జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 05 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 89 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

**దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్**

న్యూఢిల్లీ,జూన్4 ): అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇ÷-దుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు

మిగతా1 2లో..

## ఆపరేషన్ సిందూర్ రాత్రి మెలకువతో ప్రధాని

**ప్రతి నిముషం దాడులపై ఆరా తీసారు**
**మీడియాకు వెల్లడించిన మంత్రి జితేంద్రసింగ్**

న్యూఢిల్లీ,జూన్4(ప్రజాజ్యోతి): పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సందర్భంలో ఆ రోజు రాత్రి ప్రధాని మోడీ

మిగతా 2లో..

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

### కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు
### గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత



జోగులాంబ గద్వాల,జూన్4(ప్రజాజ్యోతి): ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

మిగతా 2లో..

## రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు
# నోటీసులు

### కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
### ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో కవిత



హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని.. మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బుర్జ్ ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మేఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మేఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం

మిగతా 12లో..

## విజయోత్సాహంలో
# ఘోర విషాదం

### ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి

**చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట**
**ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు**
**భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట**
**కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు**
**బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సిఎం స్వాగతం**



బెంగళూరు,జూన్4(ప్రజాజ్యోతి): బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటుచేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి

మిగతా 12లో..

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

**ఆస్పత్రి క్యాంటీన్ కాంట్రాక్టర్ తొలగింపు**
**ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా**
**ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం**

హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): హైదరాబాద్ ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహారం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కల్తీ ఆహార పదార్థాల సరఫరాకు కారణమైన ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫరా కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వం ఆర్‌ఎంవో డాక్టర్

మిగతా 2లో..



## నాలుగు సంవత్సరాల్లో 20లక్షల
# ఇందిరమ్మ ఇళ్లు

### మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం
### లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి



ఖమ్మం,జూన్4(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే..

మిగతా 2లో..

## 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

**అప్పడే కులగణన కూడా జరిగే అవకాశం**
**కేంద్ర అధికార వర్గాల వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్4(ప్రజాజ్యోతి): దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెరపడనుంది. జనగణనపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం సన్నద్ధమవుతోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగనుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు కులగణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి.

మిగతా 12లో..

## టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

**18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్**

హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ) పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉ.9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల

మిగతా 12లో..

## ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

### జూన్ రెండో వారానికి పంపిణీ పూర్తి

హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): విద్యార్థులకు పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాల ముద్రణ, పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపింది. మొదటి సంవత్సర విద్యార్థులకు తెలుగు అకాడమీ ద్వారా పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తయిందని వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పుస్తకాల పంపిణీ ఇప్పటికే ప్రారంభం కాగా, జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి

మిగతా 12లో..



## పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

- వేములవాడ కోడెల మృతి దారుణం
- ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



సిద్దిపేట,జూన్4(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగావడం లేదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేయడం చేతకావడం లేదని వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ మానసిక రోగులకు తగిన ఆహారం కూడా అందడం లేదని 70 మంది అస్వస్థతకు గురయ్యారని, ఈ విషయంపై ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదని మండిపడ్డారు. వేములవాడలో కోడెల మరణం కొనసాగుతుండగా ప్రభుత్వం స్తంభించినట్లే ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అనేక కోడెలు గడ్డి లేక చనిపోతున్నా

మిగతా 12లో..

# సంపాదకీయం


## మరోమారు కోరలు చాస్తోన్న కరోనా

ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు- అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. ముమ్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది.ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.

## ఆపరేషన్ సిందూర్ రాత్రి మెలకువతో ప్రధాని

మొదటిపేజీ తరువాయి..

నిముషనిముషానికి వివరాలు తెలుసుకుంటూ గడిపారని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెల్లడించారు. అర్థరాత్రి సమయంలో చేపట్టిన ఈ ఆపరేషన్‌ను ప్రధాని మోదీ ఎలా పర్యవేక్షించారనే విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తాజాగా వెల్లడించారు. ఇండియన్ ఆర్మీ మే 7వ తేదీ రాత్రి పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత



కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థలను ధ్వంసం చేసిందని తెలిపారు. ఆ సమయంలో ప్రధాని మోదీ ప్రతి నిమిషం.. ఎక్కడ ఏం జరిగింది. ఎలా జరిగిందనే విషయాలను పర్యవేక్షించారని చెప్పారు. ఈ ఆపరేషన్ సమయంలో ప్రధాని ఎటువంటి ఒత్తిడికి లోను కాలేదని మంత్రి స్పష్టం చేశారు. సాధారణంగానే ప్రధాని మోదీ.. ఎక్కువగా రాత్రి సమయాల్లోనే పని చేస్తుంటారని చెప్పుకొచ్చారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్‌ను సైతం ఆయన రాత్రి సమయంలో పర్యవేక్షించారని తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాన మంత్రి కార్యాలయం సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. రక్షణ బలగాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో ఆయా బలగాలకు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై ఒక స్పష్టత ఏర్పడిందన్నారు. అయితే ఈ తరహా నిర్ణయం గతంలో ఎన్నడూ తీసుకోలేదని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంలో.. ప్రధాని మోదీ పక్కా స్పష్టతతో ఉన్నారన్నారు. అంతేకాకుండా.. ఈ దాడుల సమయంలో పౌరులకు ఎటు-వంటి హానీ జరగకూడదన్నది ఆయన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇక పాకిస్థాన్ అణుబాంబుల పేరుతో భయపెట్టే ప్రయత్నం చేసినా.. ప్రధాని భయపడలేదన్నారు మంత్రి జితేంద్ర సింగ్. ప్రధాని మోదీ వ్యక్తిగతంగా కానీ.. దేశ భద్రత పరంగా కానీ.. ఎలాంటి భయాందోళనకు గురికాలేదన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఖచ్చితమైన టార్గెట్‌తో.. సంయమనంతో చేసిందని స్పష్టం చేశారు. ఈ దాడులు కేవలం ఉగ్రవాద స్థావరాలు, వాటి మౌలిక సదుపాయాలే లక్ష్యంగా చేసుకుందే కానీ.. పౌరులు, ఆ దేశ సైనికులను టార్గెట్‌గా చేసుకోలేదని గుర్తు చేశారు. భారత దేశ పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడి చేసి.. పౌరులతోపాటు- సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని వివరించారు. దీంతో భారత్ ప్రతీకార చర్యలకు దిగిందని.. పాకిస్థాన్‌లోని కీలకమైన సైనిక స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు.

## నాలుగు సంవత్సరాల్లో 20లక్షల

# ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పే-÷-టటె- ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

మొదటిపేజీ తరువాయి..

పద్మజను సస్పెండ్ చేసింది. కలుషిత ఆహారం ఘటనలో ఒక రోగి మృతి చెందగా, 92 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. డిశ్చార్జి కమిటీ వార్డులో ఉంటున్న భూపాలపల్లికి చెందిన కరణ్ (30) అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతతో మంగళవారం ఉదయం చనిపోవడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన బాధితుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించి ఆరా తీసారు. ఆస్పత్రిని సందర్శించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేకంగా చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు- అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను రోగులకు వడ్డించారు. సాయంత్రం డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో మొత్తం 71 మంది రోగులకు వాంతులు, విరేచనాలు కావడంతో వైద్యాధికారులు వారికి చికిత్స అందించారు. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం, ఇతర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రగడ్డ ఆసుపత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి.. వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారని అధికారులు తెలిపారు. ఇలా తాగునీరు కలుషితమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత చెప్పారు. ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు- చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తికరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

# విజయోత్సాహంలో ఘోర విషాదం



మొదటిపేజీ తరువాయి..

విషమంగా ఉన్నట్టు సమాచారం. దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలించారు.అభిమానులను నియంత్రించేందు కు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు-న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు



మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

## రాహుల్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు

### మాజీ ఎంపి విహెచ్ హెచ్చరిక

హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌పై దేశంయావత్తూ మోడీకి అండగా నిలిచినా,ట్రంప్ ఫోన్‌తో మోడీ లొంగిపోవడం దారుణమని మాజీ ఎంపి వి. హనుమంతరావు అన్నారు. ఇదే విషయాన్ని రాహుల్ చెప్పారని, ఆపరేషన్ సిందూర్‌ను ఎక్కడా విమర్శించలేదన్నారు. పెహాల్గాంలో 27 మంది భారతీయులను చంపిన దుర్మార్గం చర్యపై ప్రతి భారతీయుడు చాలా సీరియస్ గా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంతరావు అన్నారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలు, ప్రధాని మోడీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని.. ఆ తర్వాత 9 ఉగ్రవాద స్థావరాల మీద ఆపరేషన్ సిందూర్ చేయడం జరిగిందన్నారు. అమెరికా ప్రెసిడెంట్ మోడీని లొంగిపో అన్నారని.. అమెరికా ఒత్తిడికి లొంగి ఆపరేషన్ సింధూర్ ఆపేశారని ఆరోపించారు. భారత దేశానికి చెందిన ఏ విషయంలో అయినా క్రెడిట్ మన దేశానికే రావాలని.. అమెరికా కి కాదన్నారు. తమకు భారత రక్షణ దళాల మీద అత్యంత గౌరవం ఉందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ కేవలం మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి లొంగి యుద్ధాన్ని ఆపేశారని అన్నట్లు హనుమంతరావు వెల్లడించారు. ఆయన ఎక్కడ కూడా ఆపరేషన్ సిందూర్ ని వ్యతిరేకించలేదని తెలిపారు. ఆర్మీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పారు. అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినపుడు ఏం చేయలేకపోయారన్నారు. ఇపుడు మీ తప్పుకి రాహుల్ గాంధీని ఏజెంట్ అనడం మీ వైఫల్యమని మండిపడ్డారు. అసలు ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిందే గాంధీ ఫ్యామిలీ... ఆ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందన్నారు. రాహుల్ గాంధీని అవమానిస్తే ఊరుకోమని హెచ్చరించారు.

## భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది.కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు- ప్రపంచం ఎదుర్కొంటు-న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు- జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు- బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటు-న్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు- ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

## తెలంగాణ పౌరుషం గురించి కవిత మాట్లాడడమా?

హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): అమెరికాలో ఉద్యోగం చేసిన కవితకు తెలంగాణ పౌరుషం ఎక్కడిదని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తమ లాంటి వారికి తెలంగాణ వాదం నేర్పించింది బీజేపీ అని.. తమకు కాకుండా ఇంకెవరికి తెలంగాణ పౌరుషం ఉంటదని అన్నారు. తమది హిందుగాళ్లు బొందు గాళ్లు అన్న రక్తం కాదని.. కవిత స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు స్థాయి చూసుకోవాలని విమర్శించారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. రాహుల్ గాంధీది ఇటలీ రక్తం.. మోడీది హిందువు రక్తం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటలీ గాంధీ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని.. అమెరికా చెప్తే వినడానికి మాది పాత భారత్ కాదు ఇది కొత్త భారత్ అని తెలిపారు. రాహుల్ టి షర్ట్స్ వేసుకోవడం మాని తెలివితో మాట్లాడాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ధర్నా చౌక్‌లు ఎత్తేసిందని.. కల్వకుంట్ల కుటుంబానికి, కవితకు ధర్నా చౌక్ లో నిలబడే అర్హత లేదన్నారు. కాళేశ్వరానికి అన్ని తానే అని అపర బ్రహ్మ కేసీఆర్ చెప్పుకున్నారు.. అపర బ్రాహ్మ అని చెప్పుకున్న కేసీఆర్‌కు కూతురు కవిత డాడీ డాడీ స్ట్రక్చర్ ఎలా నిర్మించారని మరొక్క లెటర్ రాయాలని బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ కాలేజీలో చదివారు.. ఎక్కడ సివిల్ ఇంజనీరింగ్ చేశారు? ఎన్ని ప్రాజెక్ట్ లు చేశారు? అని ప్రశ్నించారు. తాము ఇప్పటిదాకా ఈడీ ఒక్కదాన్నే చూపించామని.. మీరు చూడాల్సిన డీలు ఇంకా చాలా ఉన్నాయన్నారు. అధికార గణమంతా అందాల భామల చుట్టూ తిరిగారని.. తెలంగాణ రైతులు పండించిన పంట కొనుగోలు పూర్తిగా జరగలేదన్నారు. రైతులు వారి బాధలు చెప్పుకునేందుకు బీజేపీ భరోసాకు క్యూ కట్టారని వెల్లడించారు. సీఎం, మంత్రులు పరిపాలనను గాలికి వదిలి ఢిల్లీలో మకాం వేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి 18 నెలల్లో 45 సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. భరోసాలో జాబ్ క్యాలెండర్ పై ఫిర్యాదులు వచ్చిందన్నారు.. వర్షాకాలం ముందే వచ్చిన రైతుబంధు రాకపోవడం బాధాకరమని తెలిపారు. మీ కుమ్ములాటలు పక్కన పెట్టీ వెంటనే రైతు బంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టర్, జనగాం గారి ప్రకటన
ఫారం -VII
రూఢీ ప్రకటన
(చూడుము సబ్ రూల్-1, రూల్-25, సెక్షన్ -19(1) చట్టం -30/2013)
జిల్లా కలెక్టర్, జనగాం గెజిట్ నెం.ఎల్ఏ/జిఎన్/22/2025 తేది:24-05-2025
జిల్లా కలెక్టర్, జనగాం ఫైల్ నెం.జి1/419/2024 తేది:18-05-2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఫైల్ నెం. బి/338-2/2024 తేది:11-04-2025

జనగాం జిల్లా, రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామములో ఈ క్రింద అనుబంధంలో చూపబడిన ఎ.1-33 గుంటల భూమి ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా వ్యవసాయ భూములకు సాగునీరు అందించుటకుగాను జె. చొక్కారావ్ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద గండి రామారం ట్యాంక్ యొక్క హై లెవెల్ కుడి ప్రధాన కాలువకు డిస్ట్రిబ్యూటరి 1L-D-8L కాలువ కి.మీ. 0.000 నుంచి 0.360 కి.మీ. వరకు నిర్మాణం నిమిత్తం తెలంగాణ ప్రభుత్వము జిల్లా కలెక్టర్, జనగాం వారి ద్వారా భూసేకరణ చట్టం-30/2013 ప్రకారము సేకరించుటకు నిర్ణయించినారు.
కావున పైన తెలిపిన ప్రాజెక్టులో 1L-D-8L/HRMC కాలువ నిర్మాణము కొరకు జనగాం జిల్లా, రఘునాథపల్లి మండలములోని, గోవర్ధనగిరి గ్రామములో ఈ క్రింద అనుబంధంలో చూపబడిన ఎ.1-33 గుంటల భూమిని సేకరించుటకు రూఢీ (Declaration) ప్రకటన జారీ చేయనైనది.

అనుబంధం

రిజ. గండిరామారం రిజర్వాయరు — గ్రామం:గోవర్ధనగిరి
హైలెవెల్ కుడి కాలువకు 1ఎల్-8ఎల్ డిస్ట్రిబ్యూటరి — మండలం: రఘునాథ్‌పల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెం. | టైటిల్ రకం | భూమి రకం తరి/మెట్ట | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం | పట్టాదారు / అనుభవదారు | వృక్షములు/నిర్మాణము లు ఇంకా ఏవైనా |
|---|---|---|---|---|---|---|
| 1 | 242 | పట్టా | మెట్ట | 0-06 | పల్లెపు అగయ్య తండ్రి లక్ష్మయ్య | |
| | | పట్టా | మెట్ట | 0-14 | పల్లెపు మానెమ్మ భర్త మల్లయ్య | 1-చింత చెట్టు |
| 2 | 243 | పట్టా | మెట్ట | 0-06 | సింగారపు ప్రకాష్ తండ్రి యాదగిరి | 1-కొబ్బరి చెట్టు |
| | | పట్టా | మెట్ట | 0-37 | పెసర సుజాత భర్త ఉపేందర్ | |
| | | | మొత్తం | 1-17 | | |
| | | | | 0-04 | రోడ్ | |
| 3 | 274 | పట్టా | మెట్ట | 0-06 | సూరపునేని నవీన్‌రావు తండ్రి సత్యనారాయణ | |
| | | పూర్తి మొత్తం | | 1-33 | | |

భూసేకరణ చట్టం, 30/2013లోని సెక్షన్-15 క్రింద వచ్చిన అభ్యంతరము లను పరిశీలించిన పిదప ఇట్టి రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణ భూసేకరణ ద్వారా ఏ ఒక్క కుటుంబం కూడా పై గ్రామములో నిర్వాసితులు కావడము లేదు.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుపరాయి, స్లేట్, ఖనిజములు మరియు ఇతరములు ఇట్టి భూములలో లేదా భాగములో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడదు.
భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, ఎల్.ఎ.-ఆర్ & ఆర్, యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్టులు, జనగాం వారి కార్యాలయంలో భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయము పని చేయు దినములలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ.-ఆర్&ఆర్, యూనిట్-1, నీటి పారుదల ప్రాజెక్టులు,జనగాం
సం/- అదనపు కలెక్టర్, జనగాం
సం/- జిల్లా కలెక్టర్, జనగాం
DIPR Ro.No.189/LA/PP/Advt/Pub/2025-26

# ప్రజా జ్యోతి తెలుగు దిన పత్రికతో ముఖాముఖి మైనింగ్ ఇన్చార్జి ఏడి

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 4 ప్రజాజ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలో జోరు అందుకున్న అక్రమ మైనింగ్ జోరుగా రాత్రి పగలు అని తేడా లేకుండా స్థానిక సహజ వనరులను దోచేసుకుంటున్న వైనం ఒకే డిడి పై మూడు నాలుగు ట్రాక్టర్లతో దోచేస్తున్న అధికారుల మౌనం వెనుక మతలబ్ ఏమిటి ఇట్టి విషయంపై ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక మైనింగ్ ఏడి తో ముఖాముఖి ఎవరైనా అక్రమ మైనింగ్ చేపడితే వారిపై చట్టపర చర్యలు తప్పవు అన్నారు.

**జిల్లాలో జోరుగా అక్రమ మైనింగ్ మామూళ్ల మత్తులో అధికారుల?** : మైనింగ్ జిల్లా అధికారి సమాధానం మా కార్యాలయ సాంకేతిక సిబ్బంది తరచు పలుమార్లు తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలపై జరిమానాలు విధిస్తూ 2024 25 ఆర్థిక సంవత్సరంలో అక్రమ ఇసుకపై 145 కేసులు నమోదు చేసి రూపాయలు 16 82 356 జరిమానా రూపంలో వసూలు చేసాము



**జిల్లాలో ఇసుక అనుమతులపై వివరణ?** : అధికారి సమాధానం సంబంధిత ఆయా మండలాల తాసిల్దారులు స్థానిక అవసరాలకు ఒక ట్రాక్టర్ కు 1400 రూపాయల డీడీని కట్టించుకొని సరఫరాకు అనుమతులు ఇవ్వడం జరుగుతుంద

**ఇక్కడి ఇసుక ఉపయోగాలు?** : అధికారి సమాధానం స్థానిక అవసరాలకు, ప్రభుత్వ పనులకు ఉపయోగించడం జరుగుతుంది.

**బెండర శివారులో జరుగుతున్న మైనింగ్?** : అధికారి సమాధానం ప్రభుత్వ మెడికల్ కాలేజీ పనుల కొరకై అనుమతులు ఇవ్వడం జరిగింది.

**జిల్లాలో గల మైనింగ్ ఆదాయం ఎంత? :**

అధికారి సమాధానం 2024 2025 సంవత్సరానికి 7.85 కోట్ల ఆదాయం లభించింది

**జిల్లాలో గల ఆదాయపు సహజ వనరులు ఎన్ని ఎక్కడెక్కడ?** : అధికారిక సమాధానం జిల్లాలో గల కౌటాల మండలంలో 7 కంకర క్వారీలు నాలుగు కంకర మిషన్లు కలవు. రెబ్బెన మండలంలో రెండు తెల్ల శుద్ధ క్వారీలు కలవు. జిల్లాలో అక్రమ మైనింగ్ జరగకుండా తాము పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ దుకాణాల తనిఖీ







- నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు
- తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి

**బెల్లంపల్లి,జూన్ 05 (ప్రజాజ్యోతి) :** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్), మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేచిని గ్రామంలో బుధవారం రోజున ఫెర్టిలైజర్ దుకాణాలను పోలీసు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ ఫెర్టిలైజర్ దుకాణ యజమానులు కొనుగోలు చేసేందుకు వస్తున్న రైతులకు మీ దుకాణాల్లో నకిలీ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదన్నారు. నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గుతుంది. అదేవిధంగా పర్యావరణంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. కౌలు రైతులు కూడా ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందని ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశపడితే పంట నష్టపోయిన తర్వాత కూడా మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం వాటిల్లదు. నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమాచారం అందిన వెంటనే అక్కడికి వచ్చి పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి ఒక్క రైతు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారు చెప్పే సూచనలు పాటిస్తే మీకు అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు కూడా రావడం జరుగుతుంది.. ఈ యొక్క గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎవరు కూడా ఇలాంటి నకిలీ విత్తనాలలు అమ్మడం, కొనడం కానీ చేయకూడదని అదే విధంగా ఏ గ్రామంలోనైనా ఈ యొక్క నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, శిక్షణ ఎస్సై అనూష,ఏడి ఏ రాజ నరేందర్, మండల వ్యవసాయ అధికారిని సుష్మా పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత ప్రచారం చేయాలి







కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మారే దిశగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాలు మరింత ప్రభావవంతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నియంత్రణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఏర్పాటు చేసిన ప్రగతి రథం-ప్రజా చైతన్యం, ప్రచార రథయాత్ర వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల కారణంగా యువత భవిష్యత్తు అంధకారంలో నిత్యం నాశనమవు తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2న మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా స్థాపన కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామస్థాయిలోనూ స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, వయోవృద్ధుల హక్కులు, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక నిషేధం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కళాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఇ.విష్ణువర్ధన్, కళాకారులు సుదర్శన్, నాగ రాజు, రఘునాథ్, లక్ష్మణ్, సుదర్శన్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డపైన కూరకాయల విక్రయాలకు చెక్

- నిబంధనలు దాటితే జరిమానా
- మార్కెట్లో కలియతిరిగిన కమిషనర్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, (ప్రజాజ్యోతి) :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ కూరగాయల మార్కెట్ ఆవరణలో రోడ్డుపైన విక్రయాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని కమిషనర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో బుధవారం ఆయన ఆకస్మికంగా పర్యటించి రోడ్డుపైన విక్రయాలను జరపవద్దని వ్యాపారు లకు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యాపారులు మార్కెట్ ప్రహరీ ముందు కూరగాయల విక్రయించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సదరు దుకాణాలను తొలగించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వ్యాపారులు విక్రయిస్తున్న ప్లాస్టిక్ సంచులను వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారస్తులు కమిషనర్‌తో వాగ్వివాదానికి దిగారు. తమ వ్యాపారానికి అడ్డు తగులు తున్నారని కొందరు అక్కడక్కడ విక్రయిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

అలాంటిదేమీ లేదని అందరికీ నిబంధనలు వర్తిస్తాయి అని పేర్కొన్నారు. ఓ వ్యాపారి మరింత దురుసుగా మాట్లాడడంతో నిబంధనలు అతిక్ర మించి వ్యవహరిస్తే 50 వేల జరిమానా ఉంటుందని హెచ్చరించారు. మార్కెట్ లోపల కేటాయించిన స్థలంలోనే క్రయ విక్రయాలు చేయాలని సూచించారు.

కొందరు తమకు స్థలం చూపించాలని అడిగారు లోపలికి పదండి స్థలముందని సమాధానమిచ్చారు. మీరు స్వాధీనం చేసుకున్న సంచుల్లో తన డబ్బుల సంచి వుందని ఒక వ్యాపారి హంగామా చేయడంతో స్వాధీనం చేసుకున్న సంచులన్ని చూపించారు. అనవసరంగా సమస్యలు సృష్టించిన వద్దని వారం రోజులుగా మీకు సమాచారం ఇస్తున్నా కూడ తరహా మారడం లేదన్నారు.

## జిల్లాలో భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి

- కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్4, (ప్రజాజ్యోతి) :** రైతుల భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం నుంచి మొదలైన భూభారతి రెవెన్యూ సదస్సులో ఇప్పటివరకు ఆయా మండలాలలోని 25 గ్రామాలలో ఇప్పటివరకు 1100కు పైగా దరఖాస్తులు రైతుల నుంచి స్వీకరించడం జరిగిందని అన్నారు. రైతులపై ఎవరైనా దౌర్జన్యం చేసిన, దుసురుగా ప్రవర్తించిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు అధికారులు సహకరించాలి

కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, (ప్రజాజ్యోతి) :** గ్రామ రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సామాజిక మాధ్యమాలలో వైరల్ గా మారిన గ్రామ రెవెన్యూ సదస్సులకు సంబంధించిన వీడియో జిల్లా యంత్రాంగం సీరియస్‌గా తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో రైతుపై దురుసుగా ప్రవర్తించిన ఏఎస్సైను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు అధికారులంతా సహకారం అందించాలని సూచించారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు రెండో దశలో భాగంగా ఈ నెల 03 నుంచి 20 వ తేదీ వరకు అన్ని మండలాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 36 రెవెన్యూ గ్రామాలలో 1000 కి పైగా సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలంతా రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యల దరఖాస్తులను సమర్పించి, పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.



## అన్నదానం మహాదానం

- జనహిత అన్నపూర్ణ 342 వ సారి అన్నదాన కార్యక్రమం
- జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదానం





**బెల్లంపల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 342 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 342 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం లో భాగంగా పేరు తెలపడం ఇష్టం లేని జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత గార్లు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, సహాయ కార్యదర్శి ఆడే సురేందర్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, పాతకాల కుమార్, నిచ్చకోల సాయి ఈశ్వర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారులపై కేసు నమోదు చేయాలి

- జైపూర్ ఎసిపికి బిజెపి నేతల విన్నపం





**బెల్లంపల్లి, జూన్ 05(ప్రజాజ్యోతి) :** వేమనపల్లి మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులపై అటవీశాఖ అధికారులు అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిన అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. ఈ రోజు ఆయన బిజెపి నాయకులతో కలిసి జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాల నుండి రైతులు చామనపల్లి శివారులోనీ సర్వే నెంబర్ 65, 67 లో సాగు చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం నుండి అటవీశాఖ అధికారులు ఈ భూములు అటవీ శాఖ కు చెందినవని రైతులపై దాడులు చేస్తూ, అక్రమంగా కేసులు నమోదు చేసి రైతులను జైలుకు పంపించారని తెలిపారు. అటవీశాఖ అధికారుల పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు రైతుల భూముల్లో రావద్దని హెచ్చరించారనీ , పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటికీ పోలీసులు అటవీశాఖ అధికారులపై కేసు నమోదు చేయలేదని ఏ సి పి నీ ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఏసీపి రెవెన్యూ అధికారుల నుండి భూమి రికార్డులు, అటవీశాఖ రికార్డులు తెప్పిస్తున్నామని అన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజులాల్ యాదవ్, ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహం లభ్యం....



**బేజ్జూర్ జూన్04 (ప్రజా జ్యోతి):** బారెగూడ గ్రామానికి చెందిన చౌదరి ఇస్తారి శవం బావిలో లభ్యం అయ్యింది. బుధవారం ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివారాలప్రకారం చౌదరి ఇస్తారి వయస్సు 74 సంవత్సరాలుతన భార్యకు పుల్లక్కకు మతిస్థిమితం సరిగా లేనందున గత పది సంవత్సరాల నుండి ఆమె బాగోగులు అతనే చూసుకుంటున్నాడు మరియు రోజు మద్యం తాగే అలవాటు ఉన్నది.ఇద్దరు కుమారులు హైదరాబాదులోనే ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ జీవిస్తున్నారు.ఆదివారం రోజున మధ్యాహ్నం ఇంటి నుండి చెప్రాల కి వెళ్లి వస్తానని బయలుదేరి ముంజంపల్లి లోని తొర్రెం బానయ్య ఇంటి వద్ద ఫంక్షన్ కి వెళ్లి, మద్యం తాగి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో బారేగూడ గ్రామ శివారులో గల పాల రామయ్య వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి చనిపోయినాడు. మంగళవారం చేనును కౌలుకు చేస్తున్న జునగరి రాకేష్ కూలీలతో కలిసి వెళ్లి చేనులో పనిచేసుకుంటుండగా, మధ్యాహ్నం అందగ నాలుగు గంటలకు రాకేష్ బావి దగ్గరికి వెళ్లి చూడగా ఒక మగ వ్యక్తి శవము బావిలో తేలుతూ కనిపించినది. వెంటనే తన యజమానికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా పాల రామయ్య పాలే ఆశన్న మరియు ఇతర గ్రామస్తులు వెళ్లి బావి దగ్గరకు చూడగా పాలే ఆశన్న మా బావ చౌదరి ఇస్తారిలాగా ఉన్నాడని, వాళ్ల తమ్ముడు మరియు కుమారులకు సమాచారం ఇవ్వగా చౌదరి లస్మయ్య బావి దగ్గరకు వచ్చి చూసి, చనిపోయినది చౌదరి ఇస్తారి అని నిర్ధారణ చేసినాడు. చౌదరి లస్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్...



**బెజ్జూర్ జూన్ 04(ప్రజా జ్యోతి) :** మండలానికిచేందిన కమెరా నిమ్మబై సులుగుపల్లి అంకుభాయ్ బెజ్జూర్ కొరేత శ్రీశైలం లకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సుమారు 58000 రూపాయల చెక్కులను .ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆస్పత్రులు పాలైన నిరుపేదల కోసం సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు నిరుపేదలు ప్రతి ఒక్కరు సీఎం సహాయనిధి పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్ బెజ్జూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వేశ్వర్ రావు బెజ్జూర్ మాజీ సర్పంచ్ కొంద్ర జగ్గ గౌడ్ .రంగు సురేష్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు.

## రాజోలి మండల రైతులపైరౌడీయిజం దారుణం

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్

ప్రజాజ్యోతి జూన్ 04 (గద్వాల డివిజన్)
అధికార పార్టీ ముఖ్య నేతల అండతోనేఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యముఅరాచకం చేస్తున్నదనిపోలీసులు అదుపులోకితీసుకున్నరైతులను వెంటనే విడుదల చేయాలని, రైతులపోరాటానికి అన్ని వర్గాలు అండగా నిలవాలనిరాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీఏర్పాటుకు వ్యతిరేకంగామండలంలోని రైతాంగం మొత్తం పోరాడుతున్నా,యాజమాన్యం యధేచ్ఛగా పనులను మొదలుపెట్టడం వెనక అధికార పార్టీ పెద్దల అండదండలే కారణమని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఆరోపించారు. రైతుల ఆవేదనను ఇప్పటికైనాప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని, తక్షణమే ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు పై స్పష్టమైన అధికారికఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.రైతులతోచెలగాటమాడి లగచర్లలో చేతులుకాల్చుకున్నా రేవంత్ సర్కార్ లో మార్పు రాకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ తన వైఖరి మార్చుకోవాలని, నేడు పోలీసులు అదుపులోకి తీసుకున్న రైతులను వెంటనేవిడుదలచేయాలని,రైతులమనోభావాలను గాయపరిచిన ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై కేసులు నమోదు చేయాలనిడిమాండ్ చేశారు. రాజోలి మండల రైతులకు నడిగడ్డలోని అన్ని వర్గాలు అండగా నిలవాలని ఆంజనేయ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకుమద్దత్తుగా వెళ్తారన్నముందస్తు సమాచారంతో అఖిలపక్ష నాయకుల ముందస్తు అరెస్టులు

ప్రజాజ్యోతి జూన్ 04.(గద్వాల డివిజన్)
జోగులంబా గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న విషపూరితమైన ఇథ నాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గత సంవత్సర కాలంగా ప్రజలుపోరాడుతున్న సంగతి తెలిసిందే. అన్ని పార్టీల నాయకులు ప్రజా సంఘాలు అఖిలపక్ష కమిటీ తీవ్రంగా ఈ ఫ్యాక్టరీ నిర్మానాన్ని వ్యతిరేకిస్తూపోరాటాలు చేస్తున్న సంగతి తెలిసిందే.ఇదిలా ఉండగా సోమవారం రాత్రి పెద్ద సంఖ్యలో జనం తో పాటు భారీ యంత్రాలను ఇతనాలు కంపెనీ యాజమాన్యం నిర్మాణ స్థలానికి పంపి ఫ్యాక్టరీ నిర్మించడానికిపూనుకున్నది. దీన్ని వ్యతిరేకిస్తూ నిన్న మంగళవారం ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ఈరోజు బుధవారం కూడా గ్రామాలన్నీ కదిలి నిరసనతెలియజేస్తున్నాయని,వాటికి మద్దతుగా ప్రజా సంఘాల నాయకులు అఖిల పక్ష నాయకులు వెళ్లనున్నారన్న సమాచారంతోపోలీసు యంత్రాంగం బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. గద్వాలలో బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లెయ్యను రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డివెంకటరాములను అరెస్టు చేయటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ప్రజల ఉద్యమాన్ని ఆపలేరని ,గతంలో ప్రభుత్వము ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ ప్రాంతంలో పెద్ద ధన్వాడలోనిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని 12 గ్రామాల ప్రజలు తీవ్రంగావ్యతిరేకిస్తున్న విషయాన్ని ప్రభుత్వము పరిగణనలోకి తీసుకొని మొత్తంజిల్లాయంత్రాంగము కలగజేసుకొని ఈ ప్రాంతంలోవిషపూరితమైన ఫ్యాక్టరీని నిర్మించకుండగా చూడాలని కోరారు. ప్రజల తీవ్రనిరసననుతెలియజేస్తూ ఉన్న ఫ్యాక్టరీ యాజమాన్యం వైపు అధికార యంత్రాంగంఉండటం బాధాకరమని ఇప్పటికైనా మందిమార్బలంతోనిర్మిస్తున్న ఫ్యాక్టరీ నీ వెంటనే విరమించుకోనేటట్టు ప్రభుత్వము చొరవ తీసుకొని ఫ్యాక్టరీఅనుమతిని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కొండేరు గ్రాములో భూభారతి సదస్సు కార్యక్రమం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)జూన్ 04:
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామములో భూభారతి సదస్సు నిర్వహణలో పాల్గొన్నవారు అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,రెవెన్యూ ఇన్చార్జ్ నందిని బుధవారం పాల్గొనడంతో ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు



సోమనాద్రి భూభారతి సదస్సు కార్యక్రమానికి అన్ని విధాలుగా ఉండి సహకరించడం జరిగింది. భూభారతి సదస్సులో రెవెన్యూ ఇంచార్జి నందిని మాట్లాడుతూ.. గ్రామలో ఉన్న రైతుల భూసమస్యలు ఏవి అయితేఉన్నాయో త్వరలోనే అన్ని పరిష్కరం అవుతాయి అని ప్రజలకు, రైతులకు హామీ ఇచ్చారు ప్రభుత్వం ద్వారా నిర్వహించిన ఈ భూభారతి సదస్సును కచ్చితంగా ప్రతి రైతు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పోలీసులు, ప్రైవేట్ సైన్యం నిర్బంధంలో పెద్దధన్వాడ తదితర గ్రామాలు

గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 04:
తెలంగాణ ప్రజా ఫ్రంట్ కో కన్వీనర్ శంకర ప్రభాకర్ మాట్లాడుతూ.. జీవమనగడకు ముప్పు కలుగజేసే పెద్ద ధన్వాడలో నిర్మించబోయే ఇథనాల్ కంపెనీని గత కొంతకాలంగా ప్రజలు వ్యతిరేకిస్తుపోరాటాలు చేస్తున్నారు.కంపెనీ నిర్మాణాన్ని విరమించుకోవాలని గతంలో ప్రజలు రిలే నిరహార దీక్షలు పోరాటం చేస్తు పైఅధికారుల ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కంపెనీని రద్దు కై పార్టీ పెద్దలతో మాట్లాడతానని హామీ ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. కానీ నమ్మించి మోసం చేసి మళ్లీ



రాత్రికి రాత్రే టిప్పర్లు కంటైనర్లు వచ్చి నిర్మాణం పును కోవడం వెనుక పెద్దల హస్తం ఉందని ప్రజలు వ్యాపోతున్నారు ఇక్కడ పోలీసులు ప్రైవేట్ సైన్యాన్ని తీసుకొచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు కంపెనీ పనులు కొనసాగిస్తున్నారు కంపెనీ వస్తే పంటలు భూసారం జీవ మనుగడ మొత్తానికి ముప్పు వాటిల్లే కంపెనీని రద్దు చేయాలని పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు స్థలానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు వారిని పోలీసులు ప్రైవేట్ సైన్యం వారిపై విచక్షణారహితంగా లాఠీ చార్జి చేయడం సిగ్గుచేటు.గ్రామాల్లోకి కొత్తవారిని గ్రామ ప్రజలను వారి యొక్క పనులకు కూడా పోనీయకుండా ఆటంకాన్ని కలిగిస్తూ ఇబ్బందికి గురి చేస్తావున్నారు ప్రజల కావలసినటువంటి కనీస అవసరతలు తీర్చకుండా కార్పొరేట్ శక్తులకు వత్తాస్ పలకడం సిగ్గుచేటు ప్రజలకు మాత్రం వారి ముందు కంపెనీరద్దు చేసే దిశగా ప్రభుత్వంతో మాట్లాడతా రద్దు చేద్దామని చెప్పి మరి అంతర్గతంగా వాళ్లతో కుమ్మక్కవడం సిగ్గుచేటు అక్కడజరుగుతున్నటువంటి పోరాటానికి మద్దతుగా ప్రజాసంఘాల నాయకులు రాజకీయ పార్టీలు మద్దతు తెలియజేయగా వారిని తెల్లవారుజామున అరెస్టు చేయడం అనేది సిగ్గుచేటు వారిని వెంటనే విడుదల చేయాలి గ్రామాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంపై స్థానిక ప్రతిపక్ష పాలకపక్ష ఎమ్మెల్యేల బాధ్యత పోయించాల్సి ఉంటుందని తెలియజేస్తూ పహారాగా ఉన్న పోలీస్ సైన్యం వెంటనే వెనక్కి రావాలి అక్కడ కంపెనీ నిర్మాణం కొరకు ఉపయోగిస్తున్న సామాగ్రిని వెంటనే తొలగించి కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చవిచూడాల్సి వస్తుందని తెలియజేస్తు.కార్యక్రమం లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాగన్న,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి రత్నం,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ముందుగానే ప్రచారం చేయాలి

- చౌకధర దుకాణాల్లో బియ్యం రికార్డులు సక్రమంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి):
గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై ముందుగానే ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలం అంకూర్, బలిజపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. రెవెన్యూ సదస్సులో పెట్టిన భూ రికార్డులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫారాలు ఒక రోజు ముందుగానే చేరవేశార లేదా, గ్రామంలో రెవెన్యు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని టామ్ టామ్ చేశారా అని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్న రెవిన్యూ సదస్సులపై ప్రజలకు ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అక్కడే పరిష్కరించదగిన వాటిని రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. నోటీస్ ఇవ్వాల్సిన వాటికి వెంటనే నోటీసులు జారీ చేసి గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.







**చౌక ధర దుకాణాల్లో రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలి**

జిల్లాలోని అన్ని చౌకధర దుకాణాల్లో బియ్యం రికార్డులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
బుధవారం వనపర్తి మండలంలోని అంకూర్, పెద్దమందడి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామపంచాయతీల్లోని చౌక ధర దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చౌక ధర దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చోట ఆన్లైన్ రికార్డుతో పాటు స్టాక్ రిజిస్టర్, ఇతర రికార్డులు తప్పనిసరిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. బియ్యం ఇచ్చిన రసీదులను లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. సన్న బియ్యం లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సన్న బియ్యం బాగుందా? ఇదే బియ్యం తింటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. చౌక ధర దుకాణాల్లో ఇస్తున్న సన్న బియ్యం బాగుందని దీనినే తింటున్నామని లబ్ధిదారులు కలెక్టర్ కు వివరించారు. ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, పంచాయత్ సెక్రటరీ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- పట్టింపు లేని అధికారులపై ఆగ్రహం
- సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచన
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

వనపర్తి ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి):
వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం





వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాల అధ్యాపకులతో మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల పూర్తిగా శిథిలావస్థకు చేరిందనీ, తరగతి గదులు, మరుగుదొడ్లు, ల్యాబ్ గదులు, కంప్యూటర్ ల్యాబ్ గదులు, పూర్తిగా శిథిలమె పోయాయని, నీటి వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మౌలిక వసతులు కల్పిస్తే నూతన భవనాలు నిర్మించే వరకు విద్యాభ్యాసాన్ని ఇక్కడే కొనసాగిస్తామని అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లో కళాశాలలోని ప్రతి సమస్యను పరిష్కరించాలని కావలసిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మార్చి 2వ తేదీన ఇక్కడ అధునాతన హంగులతో నూతన విద్యాలయాల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని అతి త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ శాఖ డిఈ, ఎ ఈ, కళాశాల అధ్యాపకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

మహబూబ్ నగర్ జూన్ 4 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ):
భూభారతి ద్వారా అన్ని మండలాల, గ్రామాల్లో ఈ నెల 20 వరకు





భూసమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. బుధవారం కోయిల్ కొండ మండలం చంద్రాస్ పల్లి గ్రామం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని భూ సమస్యలపై దరఖాస్తులను పరిశీలించారు. రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొనేలా అవగాహన కలిగించాలని అన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సులు షెడ్యూల్ గురించి విస్తృతంగా గ్రామాల్లో తెలియ చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు, ప్రజలు భూ సమస్యలను పరిష్కారం చేసేందుకు గ్రామాల్లో నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని దరఖాస్తులు అంద చేయాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దరఖాస్తు దారులకు ఏ విధంగా దరఖాస్తు పూరించాలి సూచనలు,సలహాలు అంద చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులు నిర్దేశిత గడువు లోగా పరిష్కారం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం చంద్రాస్ పల్లి గ్రామంలో పల్లె దవాఖాన ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పల్లె దవాఖాన లో పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నవి అని డాక్టర్, సిబ్బందిని అడిగారు. వారు ఐదు గ్రామాలు ఉన్నాయని తెలిపారు. గర్భిణీ లు ఎంత మంది నమోదు అయ్యారు, ఎంత మంది డెలివరీ కి ఉన్నారు అని కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగారు 33 మంది డెలివరీ ఉన్నారు హై రిస్క్ కేసులు ఎన్ని ఉన్నాయి అని అడగగా 8 హై రిస్క్ కేసులు ఉన్నాయని కలెక్టర్ కు తెలిపారు అన్ని డెలివరీలు పక్కాగా డేటా సిద్ధంగా ఉంచాలని అన్నారు మే నెలలో ఎన్ని డెలివరీలో అయ్యాయి మే నెలలో 7 డెలివరీలు జరిగాయని తెలిపారు. గర్భిణీ మహిళలు, మాతా శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాతా,శిశు సంరక్షణ,గర్భిణీ స్త్రీల చెకప్, హై రిస్క్ కేసుల చికిత్స తదితర అంశాలపై వారికి అవగాహన కలిగించాలి అన్నారు అదే విధంగా రక్త హీనత ఉన్న మహిళలకు కూడా ప్రత్యేక శ్రద్ధ కనపరచి చికిత్స అందించాలని అన్నారు. చిన్నపిల్లలకు టీకా లు వేసే కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలి.
డయాబెటిస్ పేషెంట్స్ ఎంతమంది ఉన్నారని అడిగింది డయాబెటి పేషెంట్స్ 78 మంది ఉన్నారు బీపీ పేషెంట్స్ 101 ఉన్నారు అని ఇంకా ఏమైనా ఇబ్బంది ఉందా మందుల కొరత ఏమైనా ఉందా అని తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు తహశీల్దార్, రెవెన్యూ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్ డిమాండ్

జడ్చర్ల, జూన్ 04, ప్రజా జ్యోతి:
సిద్దిపేట పట్టణ కేంద్రంలో జరిగిన స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ నేతృతంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా





ప్రధాన కార్యదర్శి తాహేర్ పలు డిమాండ్లు పరిష్కరించాలన్నారు. పెండింగ్లో ఉన్న 5 డి ఏ లు వెంటనే విడుదల చేయాలి. జడ్పీఎఫ్ ( జడ్ పి ఎఫ్) పెండింగ్ మొత్తాలు వెంటనే చెల్లించాలి. మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు ఆమోదించి చెల్లింపులు చేయాలి. కొత్త పి ఆర్ సి తక్షణం ప్రకటించాలి. ఈ సమస్యలు పరిష్కరించకపోతే, ఉద్యోగ ఉపాధ్యాయులు ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు.

## ముద్దచర్మ వ్యాధి టీకాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాజ్యోతి జూన్ 04(గద్వాల డివిజన్)
పశువుల లో వచ్చే ముద్దచర్మ వ్యాది నివారణకు ప్రభుత్వం ఉచితంగా టీకాలను అందిస్తునందున ఈ అవకాశాన్ని పశువులు గల రైతులు ఉపసయోగించుకోవాలని పశువైద్యాధికారిని ఉష తెలిపారు.ఇందులో భాగంగా బుధవారం పెద్దపల్లి పాలవాయి గ్రామాలలో పశువులకు టీకాలు వేసినట్టు ఆమె



తెలిపారు.ఆ కార్యక్రమం ఈ నెల 25వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగుతుందని పశువులు గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పాల్వాయి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గోవర్ధన్ రాముడు మధు మరియు రైతులు పాల్గొన్నారు.

## పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ దగ్గర రైతుల పై జరిగిన దాడి హేయమైన చర్య

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే రద్దు చేయాలి

జూన్ 4 గద్వాల ( ప్రజా జ్యోతి):
జిల్లా కేంద్రం లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామములో నిర్మిస్తున్న విషపూరిత ఇథనాల్ ఫ్యాక్టరీ





ఆపాలని ప్రజలకు వ్యతిరేకంగా నిర్మించాలనుకున్న ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలి పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ దగ్గర ఈరోజు జరిగిన దాడిలో ఓ దళిత మహిళల తీవ్రంగా గాయపడిందని, ఒక మహిళతో పాటు పలువురికి గాయాలు అయ్యాయని ఘర్షణ వాతావరణాన్ని నెలకొల్పే విధంగా చేస్తున్న యాజమాన్యాన్ని ప్రైవేట్ సైన్యాన్ని వెంటనే అదుపులోకి తీసుకోవాలని రాత్రికి రాత్రే మిషన్లను, కంటైనర్లను తీసుకువచ్చి ఒక యుద్ధ వాతావరణం కల్పించడం దానికి పోలీసులు వత్తాసు పలకడం సమంజసంగా లేదని పోలీసులు ప్రజలకు మద్దతునిస్తున్నారా యాజమాన్యానికి మద్దతునిస్తున్నారా గతంలో ప్రజా ప్రతినిధులు ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకించారని ముఖ్యంగా సంపత్ గారు గతంలో జరిగిన దీక్షలను విరమిస్తూ ఫ్యాక్టరీ నిర్మించకుండగా తాను చూసుకుంటానని ఆ బాధ్యత తనదే అని ప్రజల కు హామీ ఇవ్వడం జరిగిందని ఈ హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నా%శీ%. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు పదేపదే ప్రజల్ని ఒప్పించడానికి చేస్తున్న ప్రయత్నాల్ని విరమించుకొని ఈ ప్రాంతం నుండి విషపూరితమైన కర్మగారాన్ని ఎత్తివేయడానికి కృషి చేయాలని ఆ దిశగా అధికారుల ప్రయత్నాలు జరగకుండా ప్రజలపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయమని వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని పనులను ఆపి వచ్చిన ప్రైవేటు సైన్యాన్ని బైండోవర్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని అక్కడికి వచ్చిన బౌన్సర్లను వెంటనే వెనక్కి పంపాలని ప్రజల మద్దతు లేకుండా చేస్తున్న ఈ దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండిస్తూ ప్రజల తరఫున ప్రభుత్వాలు పనిచేయాలని ధనవంతుల తరఫున పనిచేయటం మానుకోవాలని రాజకీయ మద్దతు లేకుండా యాజమాన్యం ఇంతటి దౌర్జన్యానికి ఒడిగట్టలేదని వెంటనే అక్కడ నిర్మాణాలని జరపకుండా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక వైపు రైతులకు మేలు చేస్తామని చెబుతూనే లో లోపల ఇలాంటి దారుణానికి పాల్పడటం అన్యాయమని అన్నారు. రియల్ ఎస్టేట్, వాణిజ్య వ్యాపారాల కోసం భారీ మొత్తంలో పొలాలు కొనుగోలు చేయడంతో రాను రాను వ్యవసాయ ఇతర పంటలు పొలాలు సాగుబడి తగ్గిపోయి, తినడానికి భారీ మొత్తంలో డబ్బు వెచ్చించే ధాన్యం కొనుగోలు చేయాల్సిన దుస్థితి దాపారిస్తుందని వెంటనే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం రద్దు చేయకపోతే త్వరలోనే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా నాయకులు హరీష్ , గంజిపేట కోళ్ల అంజి, సుధాకర్ బాలు, పవన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే పీడ కలలు కంటున్నారు

– మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ – బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం – వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్






**వరంగల్ సిటీ, జూన్ 4 (ప్రజాజ్యోతి) :** బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ ఆద్వర్యంలో కార్యక్రమ కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ అధ్యక్షతన జిల్లా, మండల స్థాయి పదాధికారులతో 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం – సంకల్పంతో సాకారం అనే అంశంపై నగరంలోని ధర్మారంలో గల పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరైనారు. అనంతరం జిల్లా కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. 11 ఏళ్ల మోదీ పాలనతో సాధించిన విజయాలు, ఘనతలపై ఈ నెల 4 నుంచి 25 వరకు చేపట్టబోయే కార్యక్రమాలు, కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 ఏళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే అన్నారు. దేశంలో గత 60 ఏళ్లుగా జరగని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11 ఏళ్లలో చేసి చూపిన ఘన ప్రధాని మోదీదే అని అన్నారు. సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని ఒక 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాఖ్ రద్దు, వక్ఫ్ సవరణ చట్టం, అయోధ్య రామ మందిర నిర్మాణం వంటి సాహోసపేత నిర్ణయాలు ఎన్నో ఉన్నాయన్నారు. భారత్ ప్రపంచదేశాలలో అగ్రగామిగా పురోభివృద్ధి సాధిస్తోందని అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఈ దేశంలో ప్రధాని మోదీని మించిన బలమైన నాయకత్వం లేనే లేదన్నారు. కులగనన విషయంలో కాంగ్రెస్ మా క్రెడిట్అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఆపరేషన్ సిందూర్ నీ ప్రపంచమే మెచ్చుకుంటుంటే.. కాంగ్రెస్ విమర్శించడం సిగ్గుచేటన్నారు. దేశంలో 11 ఏళ్ల మోదీ పాలనపై కేంద్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాస్థాయిలో విస్తృత ప్రచారం జూన్ 6న అన్ని మండలాల్లో ఒకేస్థాయి కార్యశాలు ఉంటాయని జూన్ 9న జిల్లా స్థాయిలో ప్రెస్ మీట్, 10, 11 తేదీలో నియోజకవర్గాలలో ప్రెస్ కాన్ఫరెన్స్, ఆ తర్వాత రోజు జిల్లా స్థాయిలో ప్రొఫెషన్ మీట్స్, మేధావుల సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప్ సభ నిర్వహించాలన్నారు. గ్రామ, నగరం, పంచాయతి పరిధిలలో రచ్చబండలు నిర్వహించాలన్నారు. జిల్లా, మండల కేంద్రాలు, నియోజకవర్గ స్థాయిలో మోదీ 11 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ఎగ్జిబిషన్లు నిర్వహించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ యోజనలో వయో వృద్ధుల వివరాలు నమోదు చేయించాలని, జిల్లా, నియోజకవర్గ స్థాయిలలో డిజిటల్ కాంపిటేషన్స్ నిర్వహించాలనీ బిజేపీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సరల్ యాప్లో ఈ ప్రోగ్రామ్స్ అన్నింటిని అప్ లోడ్ చేయాలి, చేయించాలన్నారు. రాష్ట్ర సాధన కోసం 1200 మందికి పైగా యువత, విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేశారు. గల్లి నుండి ఢిల్లీ పార్లమెంట్ వరకు ఆందోళనలు కొనసాగాయి. కెసిఆర్ హామీ ఇచ్చిన బంగారు తెలంగాణ సాధించలేదు. కాని వారు కుటుంబం మాత్రం బంగారమైందని ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం నీతి నిజాయితీతో దేశాన్ని అభివృద్ధి చేస్తుంది. రాష్ట్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడు అని ఎద్దేవా చేశారు. దేశంలో యువత ఉద్యోగాలు చేసే వారుగా కాకుండా.. ఉద్యోగాలు ఇచ్చే వారీగా తయారు చేస్తున్నారు మోడీ అని పేర్కొన్నారు. ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకుంది రాహుల్ గాంధీ కుటుంబం.. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ట పెరుగుతుంటే.. మోడీనీ నాయకునిగా కీర్తిస్తుంటే గర్వకారణం కాదా అనేది ఖర్గే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్తాన్ కు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా చెశారా అని ప్రభాకర్ ప్రశ్నించారు. ఇక కాంగ్రెస్ని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కార్యక్రమం కో- కన్వీనర్లు వడ్డేపల్లి నరసింహులు, ముంద్రాతి వెంకటేశ్వర్లు మరియు జిల్లా పదాధికారులు, జిల్లా వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యక్రమ మండల కన్వీనర్, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే
– వంద రోజుల ప్రణాళిక అమలులో భాగంగా 6,9 వ డివిజన్లో క్షేత్ర స్థాయిలో సందర్శన






**వరంగల్ సిటీ, జూన్ 4 (ప్రజాజ్యోతి) :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అభిప్రాయ పడ్డారు. వంద రోజుల ప్రణాళిక అమలులో భాగంగా బుధవారం నగరంలోని 6,9 వ డివిజన్ లోని కిషన్ పుర, కాకతీయ కాలనీ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి నిర్వహించిన స్వచ్ఛ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య అవగాహనలో భాగంగా వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు అందించడం దినచర్యగా అలవాటు చేసుకోవాలని కోరారు. వ్యాపారాలు నిర్వహించే దుకాణ దారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, ప్రతి రోజు నగర వ్యాప్తంగా పరిశుభ్రమైన నీటిని అందజేయడానికి నీటి సరఫరా సిబ్బంది క్లోరిన్ పరీక్షలు నిర్వహించి నీటిలో పిపిఎం స్థాయిలను నిర్ధారించిన తరువాతే నీటి సరఫరా చేస్తారని జీడబ్ల్యూఎంసి పరిధిలోని ప్రాంతాలను నివాస యోగ్యమైన స్థిరమైన కార్యాచరణకు అనుకూలమైన నగరంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల కార్యచరణ ప్రణాళిక కొనసాగుతుందని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి స్థానిక ప్రజలను భాగస్వాములను చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ లను నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బంది గోడ ప్రతులు, కరపత్రాల ద్వారా శానిటేషన్ తీరుపై అవగాహన కలిగించి ఇందుకు సంబంధించిన స్టికర్ లను గృహాలకు అతికించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, బల్దియా వెటర్నరీ వైద్యులు డా. గోపాల్ రావు, ఎం.హెచ్.ఓ డా. రాజేష్, ఏ ఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

– విధేయులకే పార్టీ టికెట్ పాత కొత్త కలుపుకొని పోవాలి
– స్టేషన్ గన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**లింగాల గణపురం, జూన్, 4 (ప్రజాజ్యోతి) :** మండలంలోని నెల్లుట్ల గ్రామ కేబిఆర్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అతి తక్కువ సమయంలోనే ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది జులై, ఆగస్టులో ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ప్రజలతో మమేకమై ఇందిరమ్మ రాజ్యంలో ఎలాంటి ఆటపోట్లు లేకుండా కొత్త పాత తేడా లేకుండా కార్యకర్తలందరూ సమన్వయంతో కలుపుకొని పార్టీ అభివృద్ధికి తోడ్పడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడే అభ్యర్థుల తరఫున అహర్నిశలు కృషిచేసి సహాయ సహకారాలు అందజేస్తూ పార్టీకి విధేయత చూపాలని ఎలాంటి అవనీతి ఆరోపణలు లేని నాయకులను ఎన్నుకొని ఎన్నికలలో సూచించాలని పార్టీకి మచ్చ తెచ్చే విధంగా ఎ కార్యకర్త నడవడిక ఉండరాదని ప్రజలతో మమేకమై ఉండే నాయకులకే అధిష్టానం గుర్తించి బి ఫాం కేటాయించడం జరుగుతుందని వ్యక్తుల కోసం వ్యవస్థను నీరు కార్చే ఆలోచన మానుకోవాలని విధేయులకే అవకాశం అని అన్నారు. కార్యక్రమంలో లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగాం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్, లింగాల గణపురం మండల మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దేవస్థాన చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ



**మరిపెడ,జూన్04(ప్రజాజ్యోతి) :** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో సీతారాంపురం కాలనీలో మూడో వార్డు, నాలుగో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఎంతోమందికి ఇళ్ల కలను నెరవేర్చే దిశగా ముందడుగు పడిందని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి తాజుద్దీన్ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు.మూడో వార్డు,నాలుగో వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ..."ఇందిరమ్మ పథకం ప్రజల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమం. ప్రతి అరుడికి గృహసౌకర్యం అందించాలన్నదే మా ప్రభుత్వలక్ష్యం" అని తెలిపారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తూ బడుగు బలహీన ప్రజలందరికీ సమన్యాయం చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకురావడానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డుమాజీ కౌన్సిలర్ గుండగాని వెంకన్న గౌడ్, బయ్య లింగయ్య, గంగులు,సయ్యద్ సర్వర్, షేక్ యాకుబ్ పాషా,బొల్లం రవి రామగిరి సత్యనారాయణ, అనంతగిరి రవి, భాషిత్ ఖాన్,రవి కాంగ్రెస్ నాయకులు, మూడో వార్డు ఆఫీసర్ వెంకటనారాయణ, నాలుగో వార్డు ఆఫీసర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న శాంతినికేతన్ స్కూల్ పూర్వ విద్యార్థులు

**మరిపెడ,జూన్04(ప్రజాజ్యోతి) :** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2004–05 సంవత్సర పదవ తరగతి పూర్వవిద్యార్థులవారి బ్యాచ్ లో వీరాచారి చంద్రు తండా గుండెపోటుతో ఇటీవల మరణించారు మరియు బి రెడ్డి ఉమా ఎల్లంపేట వారి భర్తను కోల్పోవడం జరిగినది వారి కుటుంబాలకు ఇద్దరూ ఆడపిల్లలు కలరు వారి కుటుంబ పరిస్థితులను గమనించి తోటి విద్యార్థులు చెల్లించిపోయి వారికి తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి 20,500 రూపాయలను ఆనాటి గురువులు పాఠశాల యాజమాన్యం వారు రేపాలయాదయ్య మరియు రాచకొండ రామచంద్రయ్యల చేతులమీదుగా అందింపచేశారు పిల్లలకు భవిష్యత్తులో విద్యను అభ్యసించడానికి అయ్యే ఖర్చులను కూడా మా క్లాస్మేట్స్ అందరూ కలిసి తప్పకుండా సహాయం చేస్తామని మీ కుటుంబాలను ఆదుకుంటామని తెలియజేశారు అంతేకాకుండా భవిష్యత్తులో కూడా మీ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని చెప్పారు మీకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన మాకు వెంటనే తెలియచేయాలని కోరారు గురువులు ఆ కుటుంబాలకు మనో ధైర్యాన్ని నింపారు భవిష్యత్తులో పిల్లల ఉన్నతికి పాటుపడాలని కోరారు.శాంతినికేతన్ పాఠశాలలో చదివిన ప్రతి పదవ తరగతి ప్రతి సంవత్సర విద్యార్థులు.ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని మిగతావారు కూడా ఆర్థికంగావెనుకబడి ఇబ్బంది పడుతున్నతోటి విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు ఎనగందుల దిలీప్ కుమార్ శ్రావణ్ శేఖర్ విజయ్ రమేష్ రామోజీ విజయభాస్కర్ ప్రవీణ్ లు పాల్గొన్నారు. ఇంతటి మానవత్వాన్ని ప్రదర్శించిన ఈ బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు అందరిని గురువులు అభినందించారు.



# జిలుగుల గ్రామంలో లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**ఎల్కతుర్తి జూన్ 4 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల పరిధిలోని జిలుగుల గ్రామానికి చెందిన వేముల శ్రీకాంత్ కి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 60.000 వేల రూపాయల గల చెకును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యములో భాదితునికి చెక్ ను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ.వేముల శ్రీకాంత్ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆరోగ్యం బాగుకోసం ఈ సహాయనిధి చెక్కును అందించామని ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, మాజీ ఉపసర్పంచులు తంగేళ్ల ప్రవీణ్ కుమార్,ముచ్చ బుచ్చిరెడ్డి, బిల్లా ప్రభాకర్, బిల్లా సమ్మిరెడ్డి, కుక్కల రాయ మల్లు, కుక్కల ఎర్రయ్య, వేముల రాజమౌళి, ఆరెపల్లి ప్రభాకర్, తంగేళ్ల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

– పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





**ఆత్మకూరు, జూన్ 04 (ప్రజాజ్యోతి) :** పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రం, పెంచికలపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని, ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామపంచాయతీ పరిధిలో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు. భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం - ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**లింగాల గణపురం, జూన్, 4 (ప్రజాజ్యోతి):** మండలం లోని నెల్లుట్ల గ్రామ కే.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాఫీలను జిల్లా అదన కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనంటేనే ప్రజల ప్రభుత్వం అని ఇందిరమ్మరాజ్యం మళ్ళీ వచ్చిందని సొంత ఇల్లు పేదల కల అని ఇందిరామ్మ రాజ్యంలో నెరవేరుతుందని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే దిశలో ఉందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ 500 కే గ్యాస్ భూభారతి ద్వారా రైతుల సమస్యల పరిష్కారం మరోసారి ఇంద్రమ్మ రాజ్యాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారము కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు






**తహసిల్దార్.ఏం.శ్రీనివాస్.రాయపర్తి జూన్ 04 ప్రజా జ్యోతి :** కొండూరు,బురహాన్ పెల్లి గ్రామాలలో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు. రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించిన అధికారులు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలని స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాయపర్తి మండలంలోని కొండూరు బురాన్ పెల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని భూ వివాదా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసం ప్రవేశపెట్టిన భూభారతి చట్ట రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందర్భంగా భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమం డిటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్ఐ చంద్రమోహన్, ఏఆర్ఐ సంధ్యారాణి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ 16వ డివిజన్ కార్యవర్గం ఎన్నిక...



**సంగెం, గీసుగొండ, జూన్ 04 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ బీజేపీ 16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి కమిటీని ప్రకటించడం జరిగింది.డివిజన్ ఉపాధ్యక్షులుగా బైకని నాగరాజు,ల్యాద లక్ష్మి బండారి నాగరాజు,సభవత్ నాగరాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శిగా సంకతాల శ్రీనివాస్,దిలీప్ కుమార్,డివిజన్ కార్యదర్శులగా వేణు,సభవత్ జాన్సీ రాణి మంజుల లక్ష్మణ చారి,డివిజన్ కోశాధికారిగా సంతోష్ 35 మందిని బీజేపీ డివిజన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది,రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి తీసుకు రావడంలో కృషి చేస్తారని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలొ తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి చట్టం (ఆర్వో ఆర్ చట్టం)

– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష





**రఘునాథపల్లి, జూన్ 4 (ప్రజాజ్యోతి) :** అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామాన్ని సందర్శించి భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు. వారసత్వం, సాదా బైనామా దరఖాస్తులు ఎక్కువ వచ్చినట్లు తహసీల్దార్ కలెక్టర్ కు తెలిపారు.

తహసీల్దార్ మోసిన్ ను దరఖాస్తుల స్వీకరణపై కలెక్టర్ వివరణ కోరగా 59 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ కు వివరించారు. సదస్సు యొక్క విశిష్టత గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా మోర్తాల మహేందర్ పిర్యాదు మేరకు అతని తల్లి రాధమ్మ ను రప్పించి కుటుంబ వివాదం త్వరగా పరిష్కరించు కోగలిగితే భూ సమస్య కూడా త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలియజేసారు. సాధ్యమైనంత వరకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రికార్డులను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ ను సందర్శించి దరఖాస్తు లను వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్ రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

**తుంగతుర్తి వ్యవసాయ శాఖ నూతన ఏడిఏగా రమేష్ బాబు**

తుంగతుర్తి, జూన్ 4, (ప్రజా జ్యోతి): కల్తీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని తుంగతుర్తి వ్యవసాయ శాఖ ఏడీఏ ఎల్.రమేష్ బాబు అన్నారు.



తుంగతుర్తి మండల నూతన ఏడిఏగా పదవి బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈయన గద్వాల జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తూ ఇక్కడ ఇంఛార్జ్ ఏడీఏగా బాలకృష్ణ పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులు ప్రభుత్వం గుర్తింపు పొందిన దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదు తీసుకొని భద్రపరుచుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలతో భూసారం దెబ్బతింటుందన్నారు. అనంతరం ఏడీఏ రమేష్ బాబును కార్యాలయ సిబ్బంది, ఎరువుల డీలర్లు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఏవోలు, ఏఈవోలు, డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి: డాక్టర్ లింగయ్య

నిడమనూరు,జూన్ 04(ప్రజాజ్యోతి): ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని డాక్టర్. ఎన్ లింగయ్య అన్నారు.బుధవారం మండలంలోని వెనిగండ్ల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " అనే కార్యక్రమాన్ని కంపసాగర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎన్ లింగయ్య హాజరైయ్యారు.ఈ సందర్భంగా రైతులను ఉ



ద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలని కోరారు.నేరుగా విత్తే వరి సాగు వల్లన కలిగే లాభాలను వివరించారు.అనంతరం శాస్త్రవేత శ్రీధర్ మాట్లాడుతూ యూరియా వాడకం, రసాయన మందుల పిచికారి, పంట అవసరాల కొనుగోలులో రషీదులను భద్రపారుచుట, సాగు నీటి సద్వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా వానకాలంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని నిడమనూరు వ్యవసాయ ఏవో మునికృష్ణ అన్నారు. పంట మార్పిడీ, ప్రత్యామ్నాయ పంటలద్వారా భూసారం పెరుగుతుందన్నారు. అధిక దిగుబడులిచ్చే విత్తనాలు ఎంపిక చేసుకోవడంతో అధిక లాభాలు పొందవచ్చన్నారు. అవగాహన సదస్సులో రైతులు వెనిగండ్ల పిఏసిఎస్ డైరెక్టర్ పోలే రవి,అభ్యుదయ రైతులు గోపాల్, విజయ్, నరేందర్, రైతులు,తదితరులు పాల్గోన్నారు.

# అడ్డదిడ్డంగా లక్ష్మీపురం రహదారి రోడ్డు




కోదాడ టౌన్, జూన్ 4 ( ప్రజా జ్యోతి): పట్టణ పరిధిలోని లక్ష్మీపురం గ్రామ రహదారి గుంతలు బ్రతుకుల మయంగా మారింది..దీంతో లక్ష్మీపురం గ్రామానికి కాలనీకి వెళ్లాలంటే పాదచారులకు వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందికరంగా మారి బండ్లు అదుపుతప్పి క్రిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా ముత్యాలమ్మ గుడి వద్ద మురుగునీరు కాలువ గుంతల ద్వారా ప్రవహిస్తూ నడిచి వెళ్లే వారిపై వాహనదారుల తొక్కిడితో అపరిశుభ్రంగా మారుతుంది. ప్రధాన రహదారి పొడుగునా ఇలా గుంతలు గతుకులతో ఉండటం ఆటోలు సైతం ఎక్కించుకొని పరిస్థితి దయచేసి సత్వర పరిష్కారానికి మున్సిపల్ అధికారులకు వినతి.

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-నిడమానూరు తహాశీల్దార్ జంగాల కృష్ణయ్య**

నిడమనూరు,జూన్ 4 (ప్రజాజ్యోతి) : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని నిడమానూరు తహాశీల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. బుధవారం వేంపాడ్ గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సు



నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో లేని అనేక అంశాలను భూభారతి చట్టంలో చేర్చినందున భూ సమస్యల పరిష్కారం సులువు అవుతుందని అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తేవడం జరిగిందన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలపై 125 దరఖాస్తులు అందించారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ -13, పెండింగ్ మ్యుటేషన్- 9,డిఎస్ పెండింగ్ - 2,విస్తీర్ణం సవరణ 1 ,భూమి స్వభావం- 1,ఆధార్ చేంజ్- 1, పివోబి రిమూవల్ - 1 ,అసైన్ మెంట్ 79,ఇనాం 1,ఫౌతి 4,ఇతర- 13 లుదరఖాస్తులు అందాయి.ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్,బి సైదులు,జే.ఈశ్వర్ , బి.ఆంజనేయులు,సిహెచ్ జనార్ధన్, అనిల్,రెవిన్యూ సిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సంతోషిమాత దేవాలయంలో బ్రహ్మోత్సవం

**దేవాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు కరపత్ర ఆవిష్కరణ**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 04(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ప్రాంగణంలో 30వ వార్షికోత్సవ కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 1995 జూన్ 8న గంటలకు దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సంతోషిమాత, శ్రీ సత్యసాంబశివుడు, శ్రీ లక్ష్మీ గణపతి, క్షేత్రపాలక ఆంజనేయస్వామి, సంతాన నాగదేవత, మానసా దేవి అమ్మవార్లకు ప్రత్యేక గాజుల పూజ, పుష్పార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి, రుద్ర, లలిత హోమం తోపాటు మహా సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవస్థానం ఉపాధ్యక్షులు నరేంద్రుని







విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత అమ్మవారి బ్రహ్మోత్సవం నేడు(గురువారం) ఒక్కరోజు అత్యంత వైభవపేతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయ సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషిమాత అమ్మవారిని జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతులు శ్రీ అభినవొద్దండ నృసింహ భారతి మహాస్వామి కరకమలములచే ప్రతిష్టించుకొని 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఉదయం 6 అభిషేకము,ఉదయము 7.45 నిమిషములకు కలశ స్థాపన, ఉదయం 10 గంటలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకము గా సామూహికంగా కుంకుమార్చన, పసుపు కొమ్ముల పూజ, పూర్ణాహుతి, శ్రీ సంతోషి మాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించి అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నందున భక్తులు అధిక విద్యాసాగర్ రావు,పబ్బ ప్రకాశరావు ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, అన్నదాన నిర్వాహకులు దేవర్శెట్టి సోమయ్య, కమిటీ సభ్యులు గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్, దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ భక్తులు కారం శెట్టి అంజయ్య, యాద గురునాథం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

భూదాన్ పోచంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి) ఈ నెల 9,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో లోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ తగ్గించి బ్యాంకులో డబ్బులు వేస్తామని చెప్పి మెల్లగా మెల్లగా సబ్సిడీని ఎత్తివేసి గ్యాస్ ధర పెంచారని విమర్శించారు. ప్రతి ప్రభుత్వ రంగ సంస్థను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అమ్ముతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో జీవిస్తున్న ఏ వ్యక్తి కూడా సంతోషంగా లేరని భయంతో బతుకుతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని తమకున్న హక్కులు అడిగినా..? ప్రశ్నించిన..? నిర్బంధాన్ని ప్రయోగిస్తూ దాడులు చేస్తున్నారని వాపోయారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి నేటికీ ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు. రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదని, పోచంపల్లి మండలానికి మొత్తమే రాలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని విమర్శించారు. ఈ క్లాసులను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు యం. సాయిబాబు, ఎస్. వీరయ్య , సిపిఎం రాష్ట్ర



కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, యండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్యలు బోధిస్తారని నర్సింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కమిటీ సభ్యులు నెలికంటి జంగయ్య, పట్టణ కమిటీ సభ్యులు కోడే బాల్ నర్సింహ, వద్దేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, బేతి కమలమ్మ, మండల పట్టణ నాయకులు కోట భూపాల్ రెడ్డి, కోట పాండురంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, పి. రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించాటానికే రెవిన్యూ సదస్సులు

**-రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

హుజూర్ నగర్, జూన్ 4 (ప్రజా జ్యోతి): భూ సమస్యలను పరిష్కరించటానికే రెవిన్యూ సదస్సులను నిర్వహించటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి.





రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని టౌన్ హాల్ లో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా రైతులు తమ సమస్యను ధరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొనిరాగా ఆ తర్వాత మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రములోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా , రెండో దశలో మే 5 నుంచి జిల్లాకి ఒక మండలం పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా గరిడేపల్లి మండలంలో 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దగఖాస్తులని స్వీకరించామని తెలిపారు.

ఆ ధరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. రేవూరు, మేళచెర్వు గ్రామంలోని రేషన్ దుకాణాలు తనిఖీ చేసి ప్రజలు ఇబ్బందిపడకుండా సన్నబియ్యం పంపిణి చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. తదుపరి మేళ్లచెరువులోని శ్రీనివాస సాయి శివయ్య రైస్ మిల్లుని, అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ లు రాజేందర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, ఆర్ ఐ లు సుశీల, మోషీన్ బాబా, జానకిరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కార్యక్రమం

చిట్యాల జూన్ 04(ప్రజా జ్యోతి) చిట్యాల పట్టణంలో మున్సిపాలిటీ తీసుకున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మూడవరోజు ఆరో వార్డు నందు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు కార్యక్రమం పై అవగాహన నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ డి శ్రీను హాజరై మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గృహ వాణిజ్య వ్యాపార సంస్థలో చెత్తను తడి పొడి హానికరమైన చెత్తను వేరు చేసి ఇవ్వాలని అన్నారు వీధుల్లో సంచరించే కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెంపుడు కుక్కలకు మెడకు బెల్టు టీకాలు వేయించాలని అన్నారు. మున్సిపాలిటీలో సరఫరా చేస్తున్న నీటిని పరీక్ష చేయడం జరిగింది. నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక గ్రూపుగా ఏర్పాటు చేసి మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. చిరు వ్యాపారాలు చేసుకుని వారిని గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు తీసుకోవడం జరిగింది. వ్యాపార సంస్థల గుర్తించి ట్రేడ్ లైసెన్సులను వసూలు చేయడంతో పాటు రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని శిథిలావస్థలో ఉన్న కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల కు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ సుజాత ఫాతిమా, ఏ ఇ డి గౌతమ్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం శ్రవణ్ ,టిఎంసి సరిత,వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 12 నుండి 17 వరకు 'అమ్మ మాట - అంగన్వాడి బాట '

**-సిడిపిఓ రేఖల మమత**

మిర్యాలగూడ,జూన్ 04,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 12 నుండి 17 వరకు అంగన్వాడిలలో చిన్నారు లను చేర్పించేందుకు 'అమ్మ మాట - అంగన్వాడి బాట 'కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి రేఖల మమత తెలిపారు. బుధ వారం విలేఖరులతో మాట్లాడుతూ 3 సంవత్స రాల పైన పిల్లలను ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ తరగతిలో చేర్పించేందుకు అంగన్వాడిబాట



నిర్వహి స్తున్నట్టు ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్యమైన భాగమని సమాజం గుర్తించాలని కోరారు.ఇందుకుప్రభుత్వం ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ మెటీరియల్ సరఫరా అయ్యిందని ఆమె తెలి పారు.12న స్వయం సహాయక సంఘాలు, పాఠశాలలఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాపతినిధులు, పిల్లల తల్లిదండ్రులుతదితరులతో ర్యాలీ అనంతరం సమావేశం,13న రెండు న్నర సంవత్సరాల పిల్లల ను గుర్తించి చేర్పించేందుకు తల్లిదండ్రులను కలిసి ఒప్పించడం,ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసు కున్న పిల్లలకు గ్రాడ్యుయే షన్ ధృవీకరణ పత్రాలు ఇవ్వడం,14న మొక్కలు నాటడం,వంటగది శుభ్రపరచడం,16న అక్షరాభ్యాసం,సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ టైం టేబుల్, ప్రాముఖ్యత పిల్లలకు తెలియ చేయడం జరుగు తుందని ఆమె తెలిపారు.

# తొలి, రెండవ రోజు 73 దరఖాస్తులు

నాంపల్లి,జూన్,04(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులు మండలంలో మంగళవారం చేపట్టిన భూ సమస్యల దరఖాస్తులు నాంపల్లి పట్టణ కేంద్రంలో 07, తిరుమలగిరిలో 08 రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా, బుధవారం లింగోటంలో 22, కేతేపల్లిలో 36 రెవెన్యూ సదస్సులకు మొదటి, రెండవ రోజు కలిపి






73 దరఖాస్తులను రైతులు సమర్పించినట్లు మండల తహశీల్దార్ గూగులోత్ దేవ సింగ్ పేర్కొన్నారు. రెవిన్యూ సదస్సులు జూన్ 3 నుండి 20 వరకు జరుగుతాయని, రైతులకు ధరణి లో ఉన్న భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ వెంకన్న, దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ విజయ ఉన్నారు.

# పశువుల వ్యర్థాలను వృధాగా పడేస్తే చర్యలు తప్పవు

**- మున్సిపల్ కమిషనర్ ఎం డి యూసుఫ్**


మిర్యాలగూడ,జూన్ 04,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గాలో బుధవారం బక్రీద్ నమాజ్ కోసం పారిశుద్ధ్య, తదితర ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ పరిశీలించారు.ఈద్గాప్రార్థనలప్రాంతాన్నిశుభ్రపర్చాలని, అదేవిధంగా గతసంవత్స రం బక్రీద్, రంజాన్ ఏర్పాట్లు ఏ విధంగాచేశారో అదేవిధంగా ఏర్పాట్లు చేయాలని ఆయనకోరారు. బక్రీద్ సందర్భంగా గొర్రెలు, పొట్టేలు తదితర పశువుల ను ఖుర్బానీ చేసే సంద ర్భంగా వెలువడే వ్యర్థాల ను ఎక్కడ బడితే అక్కడ, మురుగు కాలువల్లో వేయ వద్దని కోరారు. మున్సిపల్ చెత్తా వాహనాలు వస్తాయ ని వాటిలో వ్యర్థాలు వేసి పరిశుభ్ర వాతావరణానికి సహకరించాలని కోరారు. ఆయన వెంట శానిటరీ



ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి. మాజిద్,ఎంఎ.సలీం ఖాద్రీ, నాయకులు ఎంఎ.సమీఖాద్రీ ఎండి.సాజిద్, అమీర్ షరీఫ్, వసీం షరీఫ్, ఎండి. యూనుస్తదితరులున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు రేషన్ కార్డులను సరెండర్ చేయాలి

**-తహసిల్దార్ నాగార్జున రెడ్డి**



హుజూర్ నగర్ జూన్ 04 (ప్రజా జ్యోతి) నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన ప్రభుత్వ ఉద్యోగస్తులు తమ రేషన్ కార్డులను అధికారులకు అందజేయాలని హుజూర్ నగర్ తహసీల్దార్ నాగార్జున రెడ్డి కోరారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందాలని అన్నారు.కావున ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు స్వచ్ఛందంగా తమ రేషన్ కార్డులను వదులుకోవాలన్నారు. భార్యాభర్తలలో ఏ ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగస్తులైనా,వారు రేషన్ కార్డును కలిగి ఉండకూడదని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులు తమ రేషన్ కార్డును సరెండర్ చేయకుండా,సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సబ్ కలెక్టర్ కు వినతి

బాన్సువాడ, ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 4: బీర్కూరు మండలం బైరాపూర్ గ్రామంలో 18 మంది నిరుపేద కుటుంబాలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం చేయూతనివ్వాలని గ్రామానికి చెందిన మహిళలు విజ్ఞప్తి చేశారు. సొంత



ఇల్లు లేకపోవడంతో అద్దె ఇళ్లల్లో ఉంటున్నామని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే నిర్మించుకుంటామని తెలిపారు. తామరందరికీ సొంత స్థలాలు ఉన్నాయని, ఇంటిని నిర్మించుకోవడానికి అధికారులు ప్రొసీడింగ్ ఇవ్వాలని కోరారు. ఎంతోమందికి ఇళ్లను మంజూరు చేశారని, తామంతా నిరుపేదలమన్నారు. ఈ విషయమై సబ్ కలెక్టర్ కిరణ్మయి కి వినతి పత్రం అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## తెలంగాణ సాధన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 04 : తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ముందుండి పోరాటాలు చేసిన ఉద్యమకారులను తెలంగాణ అవతరణ వేడుకలలో అధికార యంత్రాంగం ఆహ్వానించకపోవడం వలన ఉద్యమకారులు నిరాశకు లోనయ్యారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర్ ఆవేదన వ్యక్తంచేశారు.



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న మొదటి సంవత్సరములో ఉద్యమకారులను ఆహ్వానించి రెండవ సంవత్సరం లో ఉద్యమకారులను పిలవకుండా అవమానించడమే కాకుండా ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మర్చిపోవడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాధన. పోరాటం లో పాల్గొన్న తొలిదశ, మలిదశ ఉద్యమకారులకు తగిన న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని అన్నారు బి. ఆర్. ఎస్.ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించినందుకే ప్రభుత్వం కూలిపోయిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పెట్టిన దృష్ట్యా అట్టి హామీని కాంగ్రెస్ పార్టీ విజయానికి ఉద్యమకారులందరు పార్టీ గెలుపుకోరకై రాత్రిమభావాళ్ళు కష్టపడ్డందుకు తమరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమ కారులు కోరుతున్నారు. తెలంగాణ సాధన పోరాటం లో పాల్గొన్న తొలిదశ, మలిదశ ఉద్యమకారులకు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్ ప్రభుత్వాన్ని కోరారు.

## 12 కిలోల గంజాయి పట్టివేత

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 4: కామారెడ్డి నాగవల్లి ఎక్స్ ప్రెస్ రైలు లో అక్రమంగా తరలిస్తున్న 12 కిలోల ఎండు గంజాయిని కామారెడ్డి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు మంగళవారం కామారెడ్డి రైల్వే స్టేషన్లో పట్టుకున్నారు. ఎక్సైజ్ సిఐ సంపత్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సంబాల్ పూర్ నుంచి నాందేడ్ కు వెళు




న్న నాగవల్లి ఎక్స్ ప్రెస్ లో ఎండు గంజాయి తరలిస్తున్నట్టుగా సమాచారంతో కామారెడ్డి రైల్వే స్టేషన్లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, కెసైజ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. అనుమనాస్పదంగా ఉన్న బ్యాగు తెరిచి చూడగా 12 కిలోల ఎండు గంజాయి ఉన్నట్టుగా అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు ఆరు లక్షలు ఉంటుందని తెలిపారు.నిందితుల కోసం గాలిస్తున్నట్టు సిఐ తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలు తరలిస్తే ఎన్.డి.పి.ఎస్ యాక్టు ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ విక్రమ్ కుమార్, రైల్వే ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ రవీంద్ర బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయం

### రక్తదాత లక్ష్మణ్ యాదవ్ కు అభినందన

### ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 4: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ వారి కుమార్తె శ్రీ వైష్ణవి 11వ పుట్టినరోజు సందర్భంగా 27 వ సారి రక్తదానం చేయడం అభినందనీయమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం రెండుసార్లు సంవత్సరంలో రక్తదానం చేసే వారికి గుండె జబ్బు, క్యాన్సర్,కొలెస్ట్రాల్ వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఇటీవల వెల్లడించిన పరిశీలనలో తెలియజేయడం జరిగిందని అన్నారు.కుటుంబ సభ్యుల జన్మదినాలకు,మహనీయుల జయంతి వర్ధంతి లకు రక్తదానం చేయడానికి ముందుకురావాలని అన్నారు.కుమార్తె జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాత లక్ష్మణ్ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు.



# మేము సైతం.. ప్రత్యక్ష ఎన్నికల బరిలో యువత

బాన్సువాడ ఆర్ సి, జూన్ 4(ప్రజా జ్యోతి): యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే రాజకీయలా లో ప్రక్షాళన




జరుగుతుందని, మేము సైతం ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నావని పలువురు యువత పేర్కొంటున్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటినుంచి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీలకతీతంగా పోటీ చేయడానికి తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని లోని పలువురు యువకులు ఈసారి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి తమ సత్తాచట్టాలని తహత తాలాడుతున్నారు. సర్పంచ్, జడ్పిటిసి, ఎంపిటిసి, కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేయాలని ఉబలాట పడుతున్నారు.పలు పార్టీల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన యువకులు కూడా పార్టీలకు సంబంధం లేకుండా ఎన్నికల్లో పోటీచేయడానికిసిద్ధమవుతున్నారు. బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కూనింటి రాము పలుపార్టీల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. సామాజిక సేవా కార్యక్రమంలో ముందంజలో ఉన్నారు. సమాజ సేవ కార్యక్రమాలతో పలు అవార్డులు అందుకున్నారు. గతంలో గుంటూరుకు చెందిన స్వామి వివేకానంద ఫౌండేషన్ అవార్డుతో రామును సత్కరించింది. డిగ్రీ విద్యా వాసం చేసినఆయనప్రత్యక్షరాజకీయాలలో పాల్గొన్నారు.విద్యావంతులు,యువకుల ంరాజకీయాల్లోకిప్రవేశించినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలోకి ముందుకు వెళతాయని ఆయన ప్రగాఢ నమ్మకం. పలు పార్టీల్లో చురుకుగా వ్యవహరించిన ఆయన రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయడానికి సంసిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో ముచ్చటించారు. రాజకీయాల్లోకి యువకులు అడుగు పెట్టినప్పుడే ప్రక్షాళన జరుగుతుందన్నారు. అవినీతి పరుల రాజకీయ నాయకులను ఎండగట్టాలంటే యువత ముందుకు రావాలన్నారు . రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను 2009 విద్యార్థి దశలోనే రాజకీయాలలోప్రవేశించాను అన్నారు.2011లో టిఆర్ఎస్ తీర్థం ఉంచుకొనిపూర్తిరాజకీయ కార్యకర్తగామారినన్నారు.2016లోమ



ండల టిఆర్ఎస్ యువజన నాయకుడుగా పార్టీకి సేవలు అందించానన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరానుఅన్నారు. బిజెపిలో చేరిన తర్వాత పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాను అన్నారు.పార్టీమండలఅధ్యక్షులుగా పనిచేశానన్నారు. 2022,23 రెండు పర్యాయాలు బిజెపి బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టానన్నారు. పార్టీలో పలువురు ఒంటెద్దు పోకడలతో విసుగుచెందితిరిగి రాజకీయప్రస్థానంమొదలుపెట్టిన టిఆర్ఎస్ లో తిరిగిచేరాను అన్నారు. ఏ పార్టీలో ఉన్నప్పటికీ సామాజికసేవ లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు. కరోనా కష్ట కాలంలో పేద ప్రజలకు, నిత్యావసర వస్తువులు కూరగాయలు పంపిణీ చేశామన్నారు. సామాజిక సేవలను గుర్తించి పలు సంస్థలు అవార్డులతో సత్కరించారన్నారు. సేవా దృక్పథంగల యువకులు రాజకీయాల్లోకి రావడం అభినందనీయమే.

## మాదాపూర్, నల్లూర్, కిసాన్ నగర్ రెవెన్యూ సదస్సులలో పాల్గొన్న కలెక్టర్..

నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 04 :



భూ భారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం నిజామాబాద్ జిల్లా జక్రాన్పల్లి మండలం మాదాపూర్, ముప్కాల్ మండలం నల్లూర్, కిసాన్ నగర్ గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఒకే దరఖాస్తులో రైతులు రెండు, మూడు రకాల భూ సమస్యలను పేర్కొనవచ్చని తెలిపారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఆన్లైన్ లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం 18 రాష్ట్రాలలో సమగ్ర అధ్యయనం జరిపి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.



సమయపాలన పాటిస్తూ, అర్జీలు స్వీకరించాలని రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహశీల్దార్ కిరణ్మయి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంత రామమయం.. జగమంతా రామమయం

### అంగరంగ వైభవంగా సీతారాముల వారి విగ్రహాల ఊరేగింపు

రెంజల్, జూన్ 04(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంకేంద్రం లోని సాటాపూర్ గ్రామంలో రాములవారి నూతన మందిర నిర్మాణం పూర్తి అయినా



సందర్భంగా రాములవారి మందిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు సీతారాముల వారి విగ్రహాలను అంతా రామమయం జగమంత రామాయణం అంటూ ఆట పాటలతో గ్రామంలో భాజ భజంత్రులు, డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా సీతారాములు మరియు ఆంజనేయస్వామి విగ్రహా మూర్తులను అంగరంగ వైభవంగా ఊరేగించారు. సీతారాముల వారి విగ్రహాల ఊరేగింపు సందర్భముగా గ్రామ మహిళలు హారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. పూజలు నిర్వహించారు.రాముల వారి ఆశీస్సులు పొందారు. ఊరేగింపు అనంతరం సీతారాముల విగ్రహమూర్తులను ఆలయానికి చేర్చి వేద పండితులతో హెూమం, యజ్ఞాలు నిర్వహించారు. సీతారామచంద్రస్వామి మరియు ఆంజనేయస్వామి విగ్రహమూర్తులకు జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. నేడు గురువారం సీతా రాముల వారు మరియు ఆంజనేయస్వామి విగ్రహ మూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు గణపతి గౌరీ పూజ, మండప ఆహ్వాహిత దేవక పూజ, నిత్య హెూమం, స్వర్ణతో భద్ర పూజ, వాస్తు పూజ, క్షేత్ర పాలక పూజ, ధాన్య దివాసం చెయ్యద్ది, వాసం పుష్పాదివాసం, ఫలాదివాసం, మంత్రపుష్పము, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని కమిటీ వారు వెల్లడించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృప కటక్షాలకు పాత్రులు కాగలరని కోరారు. మూడు రోజులపాటు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.



## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 04 : జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో





కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

## కోర్టు తీర్పు తోనైనా గ్రామ అభివృద్ధి కమిటీల తీరు మార్చుకోవాలి :సిపిఎం డిమాండ్

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జూన్ 04: జిల్లా ఎస్సీ ,ఎస్టీ కోర్టు జడ్జి నిన్న జక్రాన్ పల్లి మండలం కొలిప్యాక గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన రుక్మాబాయి కుటుంబ సభ్యులను గ్రామాభివృద్ధి కమిటీ 2020 లో సాంఘిక బహిష్కరణ చేయటాన్ని ఖండిస్తూ జడ్జి గ్రామ అభివృద్ధి కమిటీ కి చెందిన 15 మందికి జైలు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును చూసైనా రాజ్యాంగ విరుద్ధంగా జిల్లాలో కొనసాగుతున్న గ్రామ అభివృద్ధి కమిటీ ల వారు ఇప్పటికైనా గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలను ఆపి వాటిని పూర్తిగా నిషేధించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా జిల్లాలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన పాలకులను కాదని సమాంతర పాలనను కొనసాగిస్తూ అట్టడుగు వర్గాల ప్రజలను తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవటానికి ప్రయత్నించటం సరైనది కాదని. జిల్లాలో అనేక గ్రామాల్లో తమ మాట వినని వారి పట్ల గ్రామ బహిష్కరణలు, జరిమానాలు వేస్తూ గ్రామాల్లో భూస్వామ్య విధానాలను అణుసరిస్తున్నారని. వీటి మూలంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. బలహీన వర్గాల ప్రజల పట్ల గ్రామాభివృద్ధి కమిటీలు జిల్లాలో ఎన్నో అరాచకాలు చేస్తున్నాయని, పాలకులు, అధికారులు వారికి వత్తాసు పలకటం మూలంగా వారి ఆటలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామాభివృద్ధి కమిటీలను నిషేధిస్తూ ఆదేశాలను జారీ చేయాలని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో గెలిచిన వారిని సజావుగా పాలనను కొనసాగించేటట్టుగా చూడాలని ఎవరిపైన అయినా ఇదే విధంగా శిక్షలు ఉంటాయని గ్రామ అభివృద్ధి కమిటీలను అదుపు చేసినప్పుడే ప్రజలు స్వేచ్ఛగా బతకగలుగుతారని అన్నారు. జక్రాన్ పల్లి మండలం కొలిప్యాక గ్రామంలో జైలు శిక్ష పడిన వారిలో బలహీన వర్గాల వారే ఉన్నారని వీటిలో అగ్రవర్ణాల వారు తప్పించుకోవటం జరిగిందని అన్నారు.



# రేవంత్ సర్కార్ పై మాజీ మంత్రి ఫైర్

- వాగ్దానాలు అమలులో కాంగ్రెస్ విఫలం
- రాష్ట్ర అభివృద్ధిని అగ్రగామిగా కెసిఆర్
- అబద్దాలతో రాష్ట్రా అగ్రగామిగా రేవంత్
- రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసంతృప్తి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలతో, ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నర్సాపూర్ లోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిక నిలిపితే, సీఎం రేవంత్ ఈ రాష్ట్రాన్ని అబద్దాలలో అగ్రగామిగా నిలిపాడని దుయ్యబట్టారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలకు చట్టబద్ధతి అని నేటికి అమలు చేయలేదు. ఏడాదిలో 40 కోట్ల రుణమాఫీ చేస్తానన్నమాట ఎటువాయే అని ప్రశ్నించారు. అసెంబ్లీలో మార్చి 31 లోగా రైతుబంధు రైతుల ఖాతాలో జమ చేస్తానన్న మాట సద్దిమూట అన్నట్టుగా వ్యవహరిస్తురు. సన్న వడ్లు పండించిన రైతులకు బకాయి పడిన 1100 కోట్ల రూపాయల బోనస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లో రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ చేస్తామని చెప్పి,48 రోజులు గడుస్తున్న బోనస్ డబ్బులు బోగస్ చేశారని, అమలు కాని వాగ్దానాలతో కాంగ్రెస్ విఫలమైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

నిర్లక్ష్య పాలన.. మూగజీవాల చావు: హరీష్

దక్షిణ కాశీగా పిలవబడుతున్న వేములవాడ రాజన్న దేవస్థానంలో భక్తులు సమర్పించిన కోడెల మరణంతో తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం. వారం రోజుల్లో 26 కోడెలు మరణించిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మరికొన్ని కోడేలు అనారోగ్యం బారిన పడి చావు బ్రతుకుల మధ్య



కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వంలో ఏ మాత్రం చలనం లేదు. సీఎం రేవంత్ ఆగస్ట్ 15 లోగా రుణమాఫీ చేస్తానని దేవుడు సాక్షిగా ప్రమాణం చేసి మాట తప్పడం వలన రాష్ట్రానికి శాపంగా మారింది. కోడెల మరణం పట్ల ప్రభుత్వంలో ఎందుకు చలనం లేదని ప్రశ్నించారు?. భక్తులు దేవస్థానంలో సమర్పించిన కోడెలకు ఈ ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తుంది. రేవంత్ సర్కార్ కి పశువులకు గడ్డి వేసేంత డబ్బు లేదా?. ఇంటలిజెన్స్ వ్యవస్థ, అధికారులు, పశుసంవర్ధక శాఖ, దేవాదాయశాఖ ఏం చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతు ఏడ్చి నా రాజ్యం... ఎద్దే ఏడ్చిన ఏవుసం బాగుపడదు.???

నంగునూరు( ప్రజా జ్యోతి )

సమస్య చెప్పుకునేందుకు తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లిన వృద్ధ రైతు పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా?ఇదేనా మీరు చెబుతున్న ప్రజా పాలన రేవంత్ రెడ్డి మొన్న ఇందిరమ్మ ఇల్లు, రైతుభరోసా ఇస్తాం అని గ్రామసభలు పెట్టినప్పుడు కూడా పోలీస్ పహారా లో నిర్వహించి



రైతులను భయభ్రాంతులకు గురి చేసింద్రు ప్రశ్నిస్తే పోలీస్ లు చెదర కొట్టింద్రు ఈ రోజు భూభారతి అని గ్రామ సభలు పెట్టి పోలీస్ పహారాలో నిర్వహిస్తున్నారు ఇది షేమ్ షేమ్ మీరు ఇచ్చిన ఒక్క గ్యారంటీ అమలు చేయలేదు కాబట్టి ప్రజలు ప్రశ్నిస్తున్నారు అని పోలీస్ ల తో బెదిరిస్తున్నారు షేమ్ షేమ్ రేవంత రెడ్డి మీరు ఇలానే కొనసాగిస్తే లాగాచెర్లలో తిరగబడ్డ రైతుల లాగా తెలంగాణ అంతటా జరుగుతది కబర్దార్ రేవంత్ రెడ్డి ఖానాపూర్ లో వృద్ధ రైతు మెడలు పట్టి గెంటేశారు ఎద్దేడ్చిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం బాగుపడదదన్న సంగతి మరిచిపోయి ఇంత క్రూరంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం.రైతు పై చేయి వేసిన పోలీసు పై వెంటనే చర్యలు తీసుకోవాలి,
బేషరతుగా యావత్ తెలంగాణ రైతు లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని కోరుచున్నారు

# బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు...

## - బిజెపి రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్

మనోహరాబాద్ : జూన్ 04 ( ప్రజా జ్యోతి)

మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ లోక్ సభ స్థానం నుంచి ఎంపీగా గెలుపొంది



మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం, బిజెపి రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్ కళ్ళకల్ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కల్లకల్ గ్రామంలో గల శ్రీ వనదుర్గ కాలకంటి బంగారమ్మ ఆలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీగా రఘునందన్ రావు ను గెలిపించిన మెదక్ లోక్సభ నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆదేశాలు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారి సూచనలతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న రఘునందన్ రావుకు జాతీయ అధ్యక్షులు నడ్డా, హెూం శాఖ మంత్రి అమిత్ షా ల ఆదేశాలు సూచనలతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధులై ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతిరోజు ప్రతిక్షణం నిరంతనంగా ప్రజల్లోనే ఉంటూ ప్రజల ఆకాంక్షల నెరవేరుస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మండనలు పొందుతున్న రఘునందన్ రావు గారికి నిండు నూరేళ్లు భగవంతుడు ఆశీస్సులు ఉండాలని మరిన్ని అత్యున్నత స్థాయి పదవులు కల్పించాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, మండల నాయకులు ఎర్రోళ్ల కృష్ణ ఎల్ ప్రభాకర్ గౌడ్, సదాశివులు తదితరులు పాల్గొన్నారు

# దళితులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయండి

## అట్రాసిటి ఘటనలపై నిర్లక్ష్యం చెస్తున్న ఎస్.ఐ సుబాష్ గౌడ్ పై చర్యలు తీసుకోవాలి.

మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 04 :

జిల్లా లోని మననోహరబాద్ మండల కేంద్రం లో పరికిబండ దళిత కుటుంబం పై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తు మననోహరబాద్ ఎస్.ఐ సుభాష్ గౌడ్ పై చర్యలు తీసుకొవాలని డిబిఎఫ్ నాయకులు మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ కు వినతి పత్రం అందజేశారు. బుధవారం నాడు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, అధ్వర్యంలో డిబిఎఫ్ బృందం, బాధితులు మెదక్ జిల్లా ఎస్పి కార్యాలయంలో అడిషనల్ ఎస్పి మహేందర్ ను కలిసి అట్రాసిటి సంఘటనలపై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దుబాషి సంజీవ్ ,హన్మకొండ దయాసాగర్ దాడికి గురైన బాధితులు బుర్రి నర్సింలు మాట్లాడుతూ,జూన్ ఒకటిన తమ ఇంటి మరమ్మత్తుల పనికి వచ్చిన మేస్త్రి బాబును బండి పై దించడానికి వచ్చిన ఉదయ్ ను మనోహరబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద మనోహరబాద్ కు చెందిన నిందితులు సింగం మహెష్,గంట స్వామి,కిట్టు లు అడ్డుకొని బూతులు తిట్టారన్నారు.తమ కొడుకును తిడుతున్నారని తెలుసుకొని ఘటన స్థలానికి వచ్చిన ఉదయ్ తండ్రి బుర్రి



నర్సింలు,బాబాయ్ రమేష్ లను సైతం కులం పేరుతో దూషించి మూకుమ్మడి దాడి చేశారన్నారు. దాడి పై పోలీస్ లకు పిర్యాదు చేసినప్పటికీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయకుండా కొత్త పిర్యాదు రాయించుకొని కేవలం బిఎన్ఎస్ కింద కేసులు నమోదు చేసి తప్పుదోవ పట్టించిన ఎస్.ఐ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం సెక్షన్ 4 కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అడిషనల్ ఎస్పీ సానుకూలంగా స్పందించారన్నారు.నిందితుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తూప్రాన్ డిఎస్పి కి ఫోన్ లో ఆదేశించారని తెలిపారు.
ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ మనొహరబాద్ మండల నాయకులు గౌతోజిగూడ పంచమి చంద్రం,హ్యూమనిస్ట్ లక్ష్మణ్ ,సిపిఎం నాయకులు రంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తుండగా ముగ్గురి నిందితుల అరెస్టు

చేర్యాల,జూన్4(ప్రజాజ్యోతి):

చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామ శివారులో ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు,చేర్యాల పోలీసులు కలిసి రైడ్ చేయగా గంజాయిని పడేసి పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని పట్టుకొన్నట్లు చేర్యాల




సిఐ ఎల్ శ్రీను తెలిపారు.సింగసారం మహేష్,రంగు రాజు,సార్ల నవీన్ లను విచారించగా హైదరాబాద్ దూల్పేటలో గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని వచ్చామని తెలిపారన్నారు. వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయి ప్యాకెట్లను మరియు మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కి పంపించడం జరిగిందని చేర్యాల సిఐ ఎల్ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ
గ్రామాలలో మరియు హెూటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవ్వరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నిరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రజనీకాంత్ ను పరామర్శ

సిద్దిపేట: ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక స్టాప్ రిపోర్టర్ అనగొని రజినీకాంత్ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి గురువారం వారి నివాసంలో పరామర్శించారు. అధర్య పడొద్దు అండగా ఉంటానన్నారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు




# తల్లిదండ్రులులేని యువతి వివాహానికి దాతల సహకారం

## -పుస్తే మెట్టెలు అందజేసిన గోలి మమత- సంతోష్ దంపతులు.

రాయపోల్ జూన్ 4 ప్రజా జ్యోతి

తల్లిదండ్రులు లేని అనాధ యువతి వివాహానికి మేమున్నామంటూ తల్లిదండ్రులు లేని యువతి చిన్నార్సాని అనూష - మధు వధూవరుల వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించి దాతలు



మానవతావాదులు మానవత్వంతో ముందుకు వచ్చి వివాహ పెద్దలుగా మారి అనూష - మధు నూతన వధూవరుల వివాహం జరిపించారు. ఎవరు లేరని అధైర్య పడవద్దు, అండగా ఉంటామని మానవత్వం చాటుకుని పుస్తె మెట్టెలు అందించారు గోలి మమత- సంతోష్ దంపతులు. బుధవారం గజ్వేల్ డా.అంబేద్కర్ ఫంక్షన్ హాల్ లో బహుకరించిన పెళ్లి సామగ్రిని అందజేయడం జరిగిందని సిద్దిపేట జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు డా.దేశబోయిన నర్సింలు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు నా అనేవారు ఎవరు లేరని ఎప్పుడు కూడా కృంగిపోవద్దని ఎంతోమంది మానవత్వంతో అండగా నిలబడతారని మనోధైర్యంగా ఉండాలని అధైర్యపడవద్దన్నారు. తల్లిదండ్రులు లేని యువతిని వివాహం చేసుకోవడానికి ముందుకు వచ్చిన మధును ప్రత్యేకంగా అభినందించారు. జీవితాంతం తల్లిదండ్రులు లేని లోటు లేకుండా క్షేమంగా చూసుకోవాలని సూచించారు. అనూష తల్లిదండ్రులు చనిపోయిన నాటి నుంచి జిల్లా బాలసదనంలో ఉంటూ విద్యాభ్యాసం కొనసాగించిందన్నారు. చదువులు పూర్తయిన తర్వాత వివాహం చేసుకోవడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన అనూష వివాహానికి అఖిల రాజ్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్ఐ తౌడ సత్యనారాయణ, సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, బిక్కుమల్ల సంతోష్ గుప్త లు కలిసి క్వింటాల్ 75 కిలోల బియ్యం అందజేశారు. ఎన్ఆర్ఐ సరిత, కండక్టర్ జయేందర్ రెడ్డి డ్రెస్సింగ్ టేబుల్ బహుకరించారు. బాలల పరిరక్షణ అధికారి రాజు రైస్ కుక్కర్ అందజేశారు. జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు పట్టు వస్త్రాలు అందజేశారు. అనూష వివాహానికి సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు బాలచంద్రం, అంజమ్మ, మంజుల,ఎస్ ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, యాదగిరి, కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 04 :

మెదక్ జిల్లా హవెలిఘనపూర్ మండలం నాగపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గణపతి పూజ





మండపారాధన రుద్రహెూమము గంగాదేవి హెూమం, ధాన్యాధివాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి హాజరయ్యారు.గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గంగమ్మ తల్లి దయతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లి ఆలయానికి ఆర్థిక సాయం అందించారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్,ప్రకాష్,సభ్యులు పద్మ దేవేందర్ రెడ్డి, శేరి.సుభాష్ రెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, నాగపూర్ సొసైటీ చైర్మన్. శ్రీహరి,నాయకులు వెంకట్ రెడ్డి, రాములు, శంకర్, శ్రీహరి, మ్యాకల. సాయిలు,రామచంద్ర రెడ్డి, సాప. సాయిలు, రంజా నాయక్, శ్రీను నాయక్,రంజిత్, ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 04 :

మెదక్ సీనియర్ జర్నలిస్ట్ నీలం కుమారుడు రమేష్ బాబు వివాహం వెంకటగిరిజతో బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామం గాంధర్ పల్లి రోడ్డున గల



యస్.ఆర్ గార్డెన్ లో బుధవారం జరిగింది. ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి వీరితోపాటు ఎంకేపల్లి తాజా మాజీ సర్పంచ్ బద్రి. మల్లేశం ఉన్నారు.

# బొడ్డు రమేష్ పుష్పాంజలి దంపతులకు రామయ్య తలంబ్రాలు

- అందజేసిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు
- భద్రాచల కల్యానానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత వీరిది

గజ్వేల్ ప్రజాజ్యోతి జూన్ 04



భద్రాచల రాములవారి కళ్యాన ముత్యాల తలంబ్రాలు, కళ్యాన శేషవస్త్రాలను బుధవారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రామభక్తులు బొడ్డు రమేష్ పుష్పాంజలి దంపతులకు తలంబ్రాల పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. వారు మాట్లాడుతూ భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మా చేతులతో ఓలిచిన గోటి తలంబ్రాలు రామకోటి రామరాజు గారు భద్రాచల కళ్యాణంలో అందజేసి తిరిగి భద్రాచల కళ్యాన అనంతరం రామయ్య తలంబ్రాలు మా ఇంటికి తీసుకు రావడం సంతోషంగా ఉందని భక్తులు తమ ఆనందాన్ని తెలిపారు. భద్రాచల తలంబ్రాలు కొన్నైనా మన ఇంటిలో ఉంటే శ్రీరామరక్ష అన్నారు

# అండగా ఉంటా అధైర్య పడొద్దు

నంగునూరు (ప్రజా జ్యోతి )

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన రంగు రాహుల్ గౌడ్ మరియు సంపంగి రాఘవేంద్ర ప్రమాదవశాత్తు వేరు వేరు రోడ్డు ప్రమాదాలు మరణించారు ఇట్టి విషయం తెలుసుకున్నా వంగ రాజేశ్వర్ రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన పంగ మల్లయ్య ఇటీవలే గుండె పోటు తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటా అని ధైర్యం చెప్పారు. మాజీ సర్పంచ్లు పంగ కుమారస్వామి,దుంబల శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఏటి తులసి పరమేశ్వర్,తాళ్ళపల్లి నరేష్,ప్రశాంత్,చిన్న,సంపత్ పాల్గొన్నారు



## కుట్రపూరితంగా కే.సీ.ఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు

**– చౌదాపూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు విక్కీ నాయక్**




**చౌదాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) జూన్ 04 :** తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం బాధాకరమని చౌదాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు విక్కీ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.పదేళ్ల పాలనలో అవినీతికి తావు లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసిఆర్‌కు నోటీసులు జారీ చేసిందని, ఈ కేసు నుంచి కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్నారు. మరోవైపు కాంగ్రెస్,బీజేపీలలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విక్కీ నాయక్ మండిపడ్డారు.ఎవరెన్ని లీకులు ఇచ్చినా బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని,ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.తెలంగాణ తొలి సీఎం కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులపై అడ్డగోలుగా మాట్లాడడం సరికాదని, పార్టీ పైన దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల బడే బాయ్ చోటే బాయ్‌లను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలందరూ కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికి మంచి వేదిక

**– 13 దరఖాస్తులు అందినట్లు వెల్లడించిన తహశీల్దార్**



**తాండూర్ జూన్ 4 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలు తక్షణ పరిష్కారానికి మంచి మార్గమని తాండూర్ తహశీల్దార్ తార సింగ్ వెల్లడించారు. బుధవారం రోజు తాండూరు మండలంలోని వీర్సెటిపల్లి, గోనూర్, మాచనూరు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఇట్టి సదస్సులో గోనూర్, మాచనూరుకు సంబంధించిన రైతులు వివిధ భూ సమస్యలపై 13 దరఖాస్తులు సమర్పించినట్లు తహశీల్దార్ వెల్లడించారు. అదేవిధంగా వీర్సె ట్టిపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై దరఖాస్తులు ఏమి రాలేవని, మంగళవారం చంద్రవంచ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తాహశీల్దార్ లలిత తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకంలో రైతుల పేర్లు తప్పుగా ఉండడం, మోటేషన్, మిస్సింగ్ సర్వే నంబర్లు వంటి సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. రైతుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సరైన పత్రాలు జత పరచి ఆన్లైన్లో పొందుపరుస్తున్నామని చెప్పారు. ఇట్టి రెవిన్యూ సదస్సులో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే శిక్షణ అవసరం

**– నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజ్**




**కొడంగల్ జూన్ 04 ప్రజా జ్యోతి :** పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాలలో కరాటే మాస్టర్ గంటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణను ప్రారంభించారు, ఈ సందర్భంగా నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజ్ మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని, కరాటే నేర్చుకుంటే ధైర్యంగా ఉండవచ్చని అన్నారు, ప్రస్తుతం సమాజంలో మహిళలు, బాలికలపై లైంగిక దాడులు పెరిగిపోతున్నాయన్నారు, ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, కరాటే శారీరక దృఢత్వం తో పాటు మేధా శక్తి పెరుగుతుందన్నారు, అంతేకాకుండా మహిళలు, బాలికలు స్వేచ్ఛగా తిరిగేందుకు దోహదపడుతుందన్నారు, ప్రతి ఒక్కరూ పిల్లలకు రక్షణ కల్పించాలని సూచించారు, అమ్మాయిలంతా కరాటే నేర్చుకుని పోకిరిగల భరతం పట్టాలన్నారు, విద్యార్థులకు ఇలాంటి శిక్షణ చాల అవసరమన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 28వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఘనంగా వనస్థలి శబరిమల అయ్యప్ప దేవస్థానంలో 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఈ మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగడంతో పాటు 5వ తారీఖు చివరి రోజు కావడంతో చండీ హోమం ఉంటుందని తెలియజేశారు ప్రతిరోజు ఉదయం సుప్రభాతము నిత్య భిషేకము అర్చనా హారతి మధ్యాహ్నము అన్నదాన కార్యక్రమాలు సాయంత్రం పడిపూజ నిర్వహించ బడుచున్నవని అని ఆలయ కమిటీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తజన సందోహం రావటంతో ఎంతో ఆనందంగా ఉన్నదని ఆలయ చైర్మన్ ఎం విటల్ యాదవ్ అధ్యక్షులు జి దాసు గౌడ్ ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో వి ఆనందరావు జి అరవింద్ గౌడ్ ఇరగవరపు రత్నమాల ఈ కృష్ణారావు శ్రీకాంత్ యాదవ్ భాస్కరరావు గుండం సత్యనారాయణ గుమ్మిడి కృష్ణారెడ్డి గూడూరు సంజీవరెడ్డి ఎన్ గోవర్ధన్ రావు ఎం ప్రేమ్ రాజ్ సాయి రిషికేష్ యానాల కృష్ణారెడ్డి శివకుమార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశములో పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి) :** ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల పక్షాన పోరాడిన,నేడు ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్న నాయకుడు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేడు ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితం దూరం అయిందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలని,పార్కులు అభివృద్ధి చేయాలని,ఒక్క ప్రణాళిక లేకుండా గత ప్రభుత్వం ప్రజలను ఉపయోగం లేని చెట్లను నాటడం మరియు పలు సమస్యలపై మేయర్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి ద్వారా అధికారులను ప్రశ్నిస్తూ ప్రసంగించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి జగదీశ్వర్ గౌడ్. పలు సమస్యలపై అభివృద్ధి పనులపై జోరుగా తీసుకోవాలని ఆయన తెలిపారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం



**పరిగి, జూన్ 04 (ప్రజాజ్యోతి) :** వ్యవసాయ పరిశోధన కేంద్రం తాండూర్ అధ్వర్యంలో అలాగే పరిగి మండల వ్యవసాయ శాఖ సహకారం బుధవారం పరిగి మండలం సయ్యద్పల్లి గ్రామ రైతు వేదికలో వచ్చే వానాకాలం పంటల్లో రైతులు చేపట్టాల్సిన ముఖ్యమైన యాజమాన్య చర్యల పై అవగాహన కార్యక్రమాన్ని పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డా కే. పరిమళ అధిక మోతాదులో యూరియా పంటల్లో వేయడం వల్ల పంటల్లో చీడ పీడల వృద్ధి జరిగి పెట్టుబడి ఖర్చు పెరుగుతుందని, కావున వరిలో మోతాదుకు మించి రసాయనిక ఎరువులను వాడొద్దని సూచించారు. వరిలో సన్న గింజ రకాలైన తెలంగాణ సోనా, కునారం వరి రకాల గూర్చి వివరించారు. డా శేఖర్ సేద్య విభాగం శాస్త్రవేత్త గారు ప్రత్తి పంట విత్తుకోడానికి జులై వరకు సమయం ఉందని కావున సరిపడినంతగా వర్ష పాతం లేని భూముల్లో తొందర పడి విత్తనాల్ని విత్తుకోవద్దని తెలిపి, వర్షాధార పంటల్లో అంతర పంటలు సాగు, ఎత్తు మడులపై కంది, ప్రత్తి, కూరగాయలు సాగు చేపట్టేట్లుగా రైతులందరూ ప్రణాళిక చేయాలని తెలిపారు. సభ అధ్యక్షులు పరశు రామ్ రెడ్డి శాస్త్రవేత్తలు వివరించిన పద్దతులను రైతులు పాటించాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతుల కు వివరించారు. పరిగి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి కుమారి మాట్లాడుతూ రైతులు విత్తనాలు, కీటక నాశనులు దుకాణాల్లో కొన్నపుడు వ్యాపారుల వద్ద వాటికి సంబందించిన పూర్తి వివరాలతో కూడిన బిల్లులను, రశీదులు రైతు లు తీసికొని భద్రపరుచు కోవాలని,




ట్రికోడెర్మా , భాస్వరం కరిగించే ఎరువులను గురించి వివరించారు. ఈ కార్యక్రంలో మండల వ్యవసాయ అధికారిని బి. రజిత, మండల పశు వైద్యాధికారి ఆనంద్, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని ప్రిసిల్లా ఇతర విస్తరణ అధికారులు, గ్రామ రైతులు, ఇందిరమ్మ ఇంటి కమిట సభ్యులు, కార్యదర్శి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- శంషాబాద్ మండలం నర్కుడలో 85 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జూన్ 04 (ప్రజాజ్యోతి) :** ప్రతి పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కడలో శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 85 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను, పంపిణీ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం నేరుగా పేద ప్రజలకు అందాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అంతేకాకుండా ప్రతి పేదవాడికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఏకకాలంలో ప్రతి రైతుకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన



ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కింది అన్నారు. ఉగాది పండుగ రోజు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏ కోటీశ్వరులైతే తింటున్నారో అదే సన్నబియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా ప్రతి లబ్ధిదారునికి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఇతర దేశాలలో అనేక పెట్టుబడులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారన్నారు ఈ పెట్టుబడుల ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తకు ఉందన్నారు. కార్యకర్తలు బాగుంటేనే పార్టీ బాగుంటుందని పార్టీ బాగుంటేనే ప్రభుత్వం ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ పథకం ద్వారా వచ్చిన ఐదు లక్షల



రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవాలన్నారు. ఇప్పుడు ఇందిరమ్మ పథకంలో ఇండ్లు రాని వాళ్ళు నిరాశ పడద్దని విడతల వారికి అందరికీ మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపిడీఓ మున్ని, మండల వ్యవసాయ అధికారి శ్వేత, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్ గౌడ్, ప్రదీప్, నాయకులు నీరటి రాజు, జల్లపల్లి నరేందర్, శేఖర్ యాదవ్,మోహన్ నాయక్, అశోక్,శ్రీకాంత్ గౌడ్, కోటేశ్వర్ గౌడ్, సిద్దేశ్వర్ ముదిరాజ్, మహేందర్, దండు ఇస్తారి, రమేష్, రవి, శ్రీనివాస్, నీరటి శేఖర్, బిక్షపతి, విశ్వనాథం, శ్రీనివాస్ రెడ్డి,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల డ్రామాలు ఆపాలి

- ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకే కేసీఆర్ ఆడుతున్న డ్రామా
- కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి
- రాహుల్ గాంధీ 100 ఏళ్ళు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉండాలి
- బిజెపి చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి






**రాజేంద్రనగర్, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల డ్రామాలు ఆపాలని బిజెపి చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చే పదకొండు సంవత్సరాలు అయినా సందర్భంగా బుధవారం రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఓ హోటల్‌లో నిర్వహించిన జిల్లా నాయకులు మండల అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు నియోజకవర్గాల కన్వీనర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బిజెపి ఇన్చార్జి అభయ్ పటేల్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల పహల్ గావ్ పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రసంస్థలపై ఏకకాలంలో దాడులు చేసి ఎంతోమందిని ఉగ్రవాదులను మట్టుపెట్టారన్నారు మరోసారి భారత్ వైపు పాకిస్తాన్ చూడాలంటేనే వణుకు పుట్టేలా గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. భారతదేశం వైపు ప్రపంచ దేశాలన్నీ చూస్తుంటే దేశంలోని ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ నాయకులు మాత్రం అవగాహన లోపంతో ఇష్టం ఉన్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. రాహుల్ గాంధీ 100 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటే భారత్కే మంచిదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు గ్రామాలకు తెర లేపాయని అన్నారు.

వారి మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కాపాడుకునేందుకే కేసీఆర్ డ్రామాలాడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేయలేదని కొందరు కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందంటే కేవలం కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసి గొప్పలు చెప్పుకుంటుందన్నారు. రాష్ట్రంలోని కేవలం ఒక రైతుకు సంవత్సరానికి 90 వేలు ఖర్చు పెడుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేర్లు మార్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన్ని తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ రాజ్, అంజన్ కుమార్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, జిల్లా మాజీ అధ్యక్షుడు నరసింహ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ మల్లేష్ యాదవ్, బిజెపి నాయకులు కొమురయ్య, శ్రీధర్, వినయ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంత ఇంటి కల నిజం

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాలు అందజేత.. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి





**కల్హేర్. 4 జూన్ ప్రజాజ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి మండల కేంద్రమైన కల్హేర్లో నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. మాట్లాడుతూ.. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. శాసనసభ్యులు కల్హేర్‌లోని పొమ్యా నాయక్ తండ. మండల కేంద్రమైన కల్హేర్. మార్డి. బిబిపేట్ ఫతేపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టా మంజూరు పత్రాలను అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో. కల్ హ్ ర్ ఎంపీడీవో శరత్ బాబు. హౌసింగ్ ఏఈ స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశం. ఎంపీ ఓ.. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూరుగుల పోచయ్య. కాంగ్రెస్ యువ నాయకుడు మల్లారెడ్డి తుకారాం.రవీందర్ రెడ్డి నరసింహారెడ్డి గైని దేవదాస్. ఏం. వీర్శెట్టి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి. తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పటేల్ గెజిట్ కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం

**కుత్బుల్లాపూర్ జూన్ 4(ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరుకాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం; అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వములో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గల;మున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందు, ప్రభుత్వ వ్యవస్థల ముందు బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుందని తెలిపారు. పటేల్ గెజిట్‌ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్; అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ



వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాల బాలరాజు,పగడాల వెంకటేష్ పాల్గొన్నారు.

## నాయకత్వాన్ని పునర్నిర్వచించే సంచలనాత్మక పుస్తకాన్ని రచయిత ఆవిష్కరణ




**శేరిలింగంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి) :** ప్రఖ్యాత టిఈడి ఎక్స్ స్పీకర్ నాయకత్వ కోచ్ కురువ వెంకటరమణ మూర్తి జూన్ 5న హైదరాబాద్‌లో తన ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త పుస్తకం ఇన్‌స్పైర్. ఇంపాక్ట్‌ను ఆవిష్కరించనున్నారు. ఇగ్నైట్: లీడర్‌షిప్ ఈజ్ ఎ స్టోరీ, నాట్ ఎ టైటిల్. ఈ పుస్తకం 21వ శతాబ్దానికి నాయకత్వంపై ఒక నమూనా–మార్పు దృష్టిని అందిస్తుందిఃఇది సోపానక్రమంలో కాదు, మానవ కథలో పాతుకుపోయింది. ఓ ఐ యు స్టోరీటెల్లింగ్ ద్వారా ప్రచురించబడిన ఈ పుస్తకం, మూర్తి యొక్క యాజమాన్య లీడర్‌షిప్ స్టోరీటెల్లింగ్ సిస్టమ్‌ను పరిచయం చేస్తుంది. ఇది నాలుగు సిగ్నేచర్ ఫ్రేమ్‌వర్క్‌లలో ఆధారపడి ఉంటుందిఃటి. ఆర్.ఏ.సి.కె., ఏ.సి.ఈ ., ఎస్.టి.ఓ. ఆర్. వై, ఈ.వి.ఓ.కె.ఈ . కలిసి, ఈ చట్రాలు కేవలం ఒక పద్ధతిని మాత్రమే కాకుండా, ఒక ఉద్యమాన్ని అందిస్తాయి – మొదటిసారి స్థాపకుల నుండి ఫార్చ్యూన్ 500 నాయకుల వరకు ఎవరైనా శబ్దం నుండి కాకుండా కథనం నుండి నాయకత్వం వహించడానికి సాధికారత కల్పిస్తాయి.మూర్తి ఇటీవల మే 30న ఢిల్లీలో ఒక శక్తివంతమైన టిఈడిఎక్స్ ప్రసంగం చేశారు, అక్కడ ఆయన ఇలా పంచుకున్నారు. "ప్రపంచం బిరుదులను అనుసరించదు. ఇది సత్యాన్ని అనుసరిస్తుంది. మరియు అత్యంత శక్తివంతమైన నిజం మీ కథ – జీవించబడింది, అరువు తెచ్చుకోబడలేదు.

అమెజాన్‌లో నంబర్ 1 స్థానంలో నిలిచిన తన బెస్ట్ సెల్లింగ్ పుస్తకం హౌ చక్రాస్ లిబరేట్ యు ఫ్రమ్ కర్మకు ప్రసిద్ధి చెందిన మూర్తి ఆధ్యాత్మిక జ్ఞానం మరియు కార్పొరేట్ అంతర్దృష్టిని వారధిగా కొనసాగిస్తున్నారు.ప్రారంభం తర్వాత, వర్క్‌షాప్‌లు, కోచింగ్ మరియు కీనోట్‌ల ద్వారా 90 రోజుల్లో 1,000 నాయకత్వ కథలను వెలిగించడానికి అతను జాతీయ ప్రచారాన్ని ప్లాన్ చేస్తున్నాడు.

# లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇంచార్జి తహసీల్దార్

## రాయికల్‌లో ఏసీబీకి చిక్కిన ఇంచార్జి తహసీల్దార్ గణేష్

జగిత్యాల రూరల్,జూన్03,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా లోని రాయికల్ మండలంలో ఇన్చార్జ్ తహసీల్దార్ గా పనిచేస్తున్న గణేష్ రూ.10 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డడు ఇన్ఛార్జీ తహీసల్దారు గణేశ్



సింగరరావు పేట ఓ రైతు కి చెందిన భూమి రిజిష్ట్రేషన్ కోసం రూ.15 వేలు డిమాండు చేయగా 10 తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఇంచార్జి తహసీల్దారు గణేష్

# శనివారంపేట భూభారతి సదస్సుకు 12 దరఖాస్తులు

కొడిమ్యాల,జూన్ 03,(ప్రజాజ్యోతి):
మండలం శనివారంపేట గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సును




నిర్వహించారు.ఇంచార్జ్ తహసీల్దార్ కిరణ్ కుమార్ రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.భూభారతి సదస్సు ద్వారా ఏళ్ల నాటి భూసమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు.ఈ రెవెన్యూ సదస్సుకు గ్రామంలో మొత్తం 12 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూప,ఏఓ జ్యోతి, ఆర్ఐ కరుణాకర్ పాల్గొన్నారు.

# సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి, జూన్ 4 (ప్రజా జ్యోతి):
నూతన భూభారతి చట్టం 2025 రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పి.నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొలిమికుంట గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 20 వరకుమండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ త్రిపాల్ సింగ్, మోహన్ రెడ్డి, ఏ ఎస్ ఓ ప్రవీణ్, కొలిమికుంట మాజీ ఎంపీటీసీ కోటేష్, వార్డు సభ్యులు, గ్రామ రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# సదస్సులను అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించాలి

## బిఆర్ఎస్ నేత బంధారపు అజయ్ కుమార్ గౌడ్

చొప్పదండి, జూన్ 4 (ప్రజా జ్యోతి):
భూ భారతి చట్టం -2025 రెవెన్యూ సదస్సు లను అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహించాలని బిఆర్ఎస్ చొప్పదండి నియోజకవర్గం యువజన విభాగం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు. రెవెన్యూ గ్రామ పరిధిలో నిర్వహిస్తే మిగిలిన గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. సమస్యలు చెప్పుకునే అవకాశం వారికి రాదని గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తేనే వారి సమస్యలు చెప్పుకునేందుకు వీలవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకునే ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. తూతూ మంత్రంగా నిర్వహించి వెళ్తామంటే ప్రజలకు ఉపయోగపడదని, వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.



# లంచం డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు సస్పెండెడ్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్-04:
ట్యూబోక్టమి పేషెంట్ వద్ద లంచం డబ్బులు డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని సామాజిక ఆసుపత్రి లో మత్తు మందు ప్రత్యేక వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ రావు రచ్చపల్లి గ్రామానికి చెందిన పేషంట్ కొడాలి భాగ్య నుంచి ట్యూబోక్టమి నిర్వహించేందుకు 5000 రూపాయలు లంచం డిమాండ్ చేస్తూ దొరికిపోయారని, ఆ డాక్టర్ పై పలు ఫిర్యాదులు ఇప్పటికే నమోదైన నేపథ్యంలో సదరు మత్తుమందు డాక్టర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ...

- - ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు...
- - ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదవారి సొంతింటి కల నెరవేరిన వేళ...
- - ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా...
- - కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల జూన్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్లో పట్టణానికి చెందిన 33 వార్డుల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టణానికి చెందిన 33 వార్డుల్లో అర్హులైన 502 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి



కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయకుండా కేవలం తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేసిందన్నారు కోరుట్ల పట్టణంలో కేవలం 80 ఇల్లు మాత్రమే మంజూరు చేయగా అది కూడా తమ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కేవలం ఎన్నికల్లో ఓట్లు దండు పోవడం కోసం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసి ఇచ్చింది కానీ గెలిచిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం ఊసే లేకుండా పోయిందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 నెలల వ్యవధిలోనే 6 కోట్ల 80 లక్షల రూపాయల మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది వేసిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో వార్డు ఆఫీసర్ల కృషి అభినందనీయమన్నారు ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 5000 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 80 మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన



తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా పట్టణంలోని 33 వార్డుల ద్వారా 502 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన పోసిటింగ్ పత్రాలు అందజేస్తున్నామన్నారు ఇంకా ఎవరైనా లబ్ధిదారులు రాని వారు ఉంటే వారికి కూడా త్వరలోనే అందేలా కృషి చేస్తామన్నారు కోరుట్ల నియోజకవర్గం లో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వార్డు ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ రైతు వేదికలో బంగారు రైతు అవగాహన

చొప్పదండి జూన్ 4(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం రుక్మాపూర్ రైతు వేదికలో బంగారు రైతు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ మాట్లాడుతూ ఆయిల్ ఫాం పంటల సాగునుద్దేషించి వివరించారు. గోద్రాప్ కంపనీ ఆద్వర్యంలో లోహియా కంపనీ సౌజన్యంతో ఫాంఆయిల్ తోటల పెంపకం కోసం రైతులకు ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నదని తెలిపారు. అంతర పంటలకి ఎకరానికి రూ. 4200 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని అన్నారు. పండించిన పంటనుకూడా కంపనీ వారే మార్కెటింగ్ చేసేభాద్యతను తీసుకొని పంటను కొనేందుగాను గ్యారంటీ కార్డుని అందిస్తుందని చెప్పారు. వ్యవసాయం చేయటం లో



ఏఏపంటలు వేయాలి, ఏపంటలు వేస్తే లాభాలు ఎలావుంటాయో వాటిని బేరీజు వేసుకొని వాటిని క్షుణ్ణంగా తెలుకొని ఒక అవగాహనతో ఈ ఫాంఆయిల్ పంటలను వేయాలని సూచించారు. రుక్మాపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ పంటను పండిస్తున్న సన్మానగ్రహీత ముద్దసాని నారాయణను అభినందించారు. వారిని ఆదర్శంగాతీసుకొని అత్యధికంగా రైతులు ఈ ఫాంఆయిల్ పండించుటకు ముందుకు రావాలన్నారు. పంటల్ని బాగా పండించి అధికమైన లాభాలనుగడిస్తూ రైతురాజుగా జీవిస్తూ రైతురాజుగా మరో క్రొత్త తరానికి నాంది పలికి రైతేరాజు అనే నూతన యుగాన్ని సృష్టించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అదికారిని కవిత, లోహియా మేనేజర్ హరీష్, ఫీల్డ్ అధికారి వంశీ కృష్ణ, ముద్దసాని నారాయణ, కర్రె అఖిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటికల

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు

వీణవంక,జూన్ 4: (ప్రజాజ్యోతి )

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోసి లబ్ధిదారుల ప్రొసిడింగ్ కాపీలను అందజేసి ప్రజల కళ్ళల్లో సంతోషం చూసామని



నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణబ్ బాబు అన్నారు.అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంతో,
మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు దశాబ్ద కాలం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే అందజేయడం సంతోషకరమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఈ హుజురాబాద్ నియోజకవర్గానికి ఇవ్వలేదని ఏద్దేవా చేశారు.నేడు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని,ఇతర పార్టీల నాయకులు చేసేటువంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడతలో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘుపాల్ రెడ్డి,సాహెబ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### గురుకులాల పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రం చేయాలి

### రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్-04:
జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్



లో రెసిడెన్షియల్ పాఠశాలల, కేజీబీవి ల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ 10 తర్వాత రెసిడెన్షియల్ పాఠశాలలకు పిల్లలు వస్తారని, అప్పటి వరకు హాస్టల్స్ విద్యా సంస్థల వద్ద పారిశుధ్య పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షా కాలం లో హాస్టల్స్ వద్ద నీటి నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్స్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ గా అన్ని రూమ్ లలో ఫాగ్గింగ్ జరిగేలా స్థానిక పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్ పరిసరాలు పిచ్చి మొక్కలు పూర్తి



స్థాయిలో తొలగించాలని , పాములు, తేలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హాస్టల్స్ బౌండరీ వాల్ వరకు పారిశుధ్య పనులు చేయాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు . హాస్టల్ కిటికిల మెష్ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, గోడలకు ఎక్కడైనా వాటర్ లీక్ అవుతుందో పరిశీలించాలని అన్నారు. హాస్టల్స్ సంప్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్, ఫీల్టర్ లేదా మిషన్ భగీరథ నీరు నాణ్యతతో వస్తుందో లేదో పరిశీలించాలని అన్నారు. మీషన్ భగీరథ ఏఈ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి లలో త్రాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. హాస్టల్స్ లో విద్యార్థులు చేరే ముందు అవసరమైన చర్యలు తీసుకోవాలని, హాస్టల్స్ లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక చెక్ లిస్ట్ తయారు చేసి ప్రతి అంశం పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ కరీంనగర్ రూరల్ పోలీస్

## సంవత్సరం క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

కరీంనగర్ క్రైం,మే జూన్ 04 ,ప్రజాజ్యోతి:
సంవత్సరం క్రింద సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి, అట్టి ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అప్పగించి శభాష్ అని కరీంనగర్ రూరల్ పోలీస్ విశ్వా తేజ ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు,కరీంనగర్ తీగలగుట్టపల్లి చెందిన కాటా అజయ్ అనే వ్యక్తి 2024 జూన్ లో తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోగా కరీంనగర్ రూరల్ పోలీస్ విచారణ నిర్వహించి అట్టి మొబైల్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి రికవరీ చేసి సంబంధిత బాధితుడికి బుధవారం రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు,ఈ సందర్భంగా సెల్ ఫోన్ రికవరీకి విశేషంగా కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వా తేజని సీఐ అభినందించారు,



# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు వెనువెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో,జూన్ 04,(ప్రజాజ్యోతి)
జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.బుధవారం హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని,
భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు.కనుకుల గిద్దె గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు.రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. సమస్యల వారీగా అర్జీలను విభజించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, తహసిల్దార్ కనకయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## కంచర్ల రమేష్ ను పరామర్శించిన తుమ్మల.

సత్తుపల్లి జూన్4(ప్రజా జ్యోతి).

మండల పరిధి లోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కంచర్ల రమేష్ కు కాలుకు ఇన్ఫెక్షన్ రావటంతో, తెలంగాణ రాష్ట్ర



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, జాగ్రత్తగా ఉండాలని సూచనలు సలహాలు అందజేశారు.ఆయన వెంట చల్లగుండ్ల నరసింహారావు,గ్రామస్తులు ఉన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కి వినతి పత్రం అందజేసిన ముస్లిం మైనారిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం నగర కార్పొరేషన్ మున్సిపల్ మేయర్ పూనుకోలు నీరజ కి వినతి పత్రం అందజేసిన ముస్లిం మత పెద్దలు . ఈ నెల 2025 మే 7 శనివారం బక్రీద్ ఈద్ అజః పండుగ పర్వదినం ను ఉద్దేశించి ఖమ్మం నగరంలోని అన్ని మసీదులకు, కబ్రస్తానకు శుభ్రంచేసి ఆ




ప్రదేశంలో ఉన్న చెత్తను పిచ్చి మొక్కలను తొలగించి వీధిలైట్లు అమర్చాలని కోరుకుంటున్నా ను గొల్లగూడెం ఈద్గా, కాల్వడ్డు ఈద్గా మసీదులలో ఒక ప్రస్థానంలో ఖమ్మం నగర మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు కోరుతున్నాం

అలాగే ఈనెల 13వ తేదీ నుండి షాబే.బారాత్. జాగారం పండుగ ఉన్నది. పెద్దలందరికీ అనగా కబ్రిస్తాన్లకు చేరి దువా చేసుకునే కార్యక్రమం ఉంటుంది కనుక ఆ పరిసరాలన్నీ శుభ్రపరచి వీధిలైట్లు పెట్టవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో నగర మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ ఖమ్మం కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ సయ్యద్హమీద్,సయ్యద్ ఫరీద్ ఖాదిరి, షేక్ రియాజ్, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైన్ ఆక్సిడెంట్ కు గురైన ఫోటోగ్రాఫర్ కు ఆర్థిక సహాయం...

ప్రజా జ్యోతి రఘునాథపాలెం

ఖమ్మం టౌన్ అసోసియేషన్ సభ్యుడైన పోలోజు వేణుగోపాల్ అను వ్యక్తి ఇటీవలే ట్రైన్ దిగుతుండగా ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయం జరిగింది. కాగా పూర్తిగా పాదం తీసివేయడం జరిగింది. అయితే ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మారగాని వెంకట్ గారు %ల% ఖమ్మం టౌన్ అసోసియేషన్ అధ్యక్షులు కమరం రఘు గ




ఆధ్వర్యంలో అసోసియేషన్ మిత్రులు కలిసి 17,000/- తక్షణ సహాయంగా అందిచడం జరిగింది. వారి కుటుంబ పరిస్థితి చూసి ఇంకా విరాళాలు సేకరిస్తున్నారు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## సింగరేణి అధికారుల బదిలీలు

ఇల్లందు, జూన్ 4, ప్రజాజ్యోతి :

జూన్ 3న సింగరేణి యాజమాన్యం పలువురు అధికారులను బదిలీ చేయడం జరిగింది. ఇల్లందు ఏరియా డివై జిఎం (పర్సనల్ ) గా పనిచేస్తున్న జీవి. మోహన్ రావును డివై జిఎం (పర్సనల్ ) కొత్తగూడెం ఏరియాకు, డివై జిఎం (పర్సనల్ ) ఎస్టిపిపిగా పని చేస్తున్న అజ్మీరా తుకారాం ఇల్లందు డివై జిఎం (పర్సనల్ )గా బదిలీ చేసింది. వికెపి మైన్ అర్జీ 2 ఏరియాలో డివై పియంగా పని చేస్తున్న బోడ. శ్యామ్ ప్రసాద్ ను ఇల్లందు పర్సనల్ విభాగానికి, ఇల్లందు కెఓసిలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న వరిపల్లి అజయ్ ను ఇల్లందు పర్సనల్ విభాగానికి, జికెఓ 1 ఇంక్లైన్, అర్జీ 1 లో వెల్ఫేర్ ఆఫీసర్ గా పని చేస్తున్న యండి. ఇక్బాల్ షరీఫ్ ను ఇల్లందు జెకె5 ఓసికి, ఇల్లందు ఏరియా జెకె5 ఓసిలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న గొల్ల. సుధాకర్ ను ఇల్లందు పర్సనల్ విభాగానికి బదిలీ చేశారు. బదిలీ అధికారులు ఆయా జిఎంలకు రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు.




# నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### 8 కోట్ల రూపాయలతో దారేడు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు

### పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం సరఫరా

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు 3 కోట్ల 30 లక్షలతో



హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మంత్రివర్యులు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి దారేడు నుంచి కోటపాడు వరకు 4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచలకకు 3 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేశామని నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు.తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయలు కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.పేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులలో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు.22 వేల 500 కోట్ల రూపాయలను ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ

### పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం సరఫరా

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరూ ఆందోళన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు రూ. 4 కోట్ల 90 లక్షల



పడాల్సిన అవసరం లేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనుల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచలకకు రూ. 3 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం రూ. 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు.తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు రూ. 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు రూ. 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో కృత్రిమ మేధస్సు పై అవగాహనా సదస్సు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక కృత్రిమ మేధ ప్రపంచ గతిని



మార్చగలదని యస్.బి.ఐ.టి. గోవా ప్రొఫెసర్ డా|| ఎ. దామోదర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక యస్.బి.ఐ.టి కళాశాల ఆవరణలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా|| దామోదర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంటర్నెట్ తరువాత ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అంశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ కీలక భూమిక వహిస్తాయని అభిప్రాయపడ్డారు. కళాశాలలోని తృతీయ సంవత్సర సి.యస్.ఈ., (ఏఐ యంఎల్) విద్యార్థులచే నిర్వహించిన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రోబోటిక్స్ మరియు సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల తయారీలలో కృత్రిమ మేధ తన ఉనికిని చాటుకున్నట్లు అభిప్రాయపడ్డారు.ప్రపంచ స్థాయిలో 2 శాతం శాస్త్రవేత్తలలో ఒకరైన యస్.బి.టి. గోవా ప్రొఫెసర్ ఎద్ల దామోదర్ రెడ్డి తమ కళాశాలను సందర్శించి ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ లో విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టును పరిశీలించి విద్యార్థులను అభినందించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు కావలసిన సూచనలను మరియు సలహాలను అందించి వారిలోని సృజనాత్మకతను పొగిడారని కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డా|| ఎ. దామోదర్ రెడ్డిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యస్. శ్రీనివాసరావు, కళాశాల ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జ్ డా|| స్వాతి, అక్బర్, టి.పి.ఓ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 4, ప్రజా జ్యోతి :

ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ



చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ పై సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరింటెండెంట్ ఎండి. ముజాహిద్, రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ సోమల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆఫ్ ది పార్టీ రాంబాబు, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

- పోలీస్ స్టేషన్లో ఇంకుడు గుంతలు పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్
- ఇంకుడు గుంతల నిర్మాణ ఏర్పాట్లలో కలెక్టర్ ను ప్రశంసించిన కేంద్ర ప్రభుత్వ అధికారులు, మంత్రులు

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 4, ప్రజా జ్యోతి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భావితరాల ప్రజలకు ఉపయోగపడే ఇంకుడు గుంతల నిర్మాణ ఏర్పాటులో జిల్లా కలెక్టర్ కు కేంద్ర ప్రభుత్వ అధికారులు నుండి , వివిధ కేంద్రం మంత్రుల నుండి ప్రశంసలు అందుకున్నారు. భారత ప్రభుత్వం జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సంచాయి జన భాగిదారి ( జె ఎస్ జె పి) కార్యక్రమంలో విజేత జిల్లాల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెజెంటేషన్కు ప్రత్యేకమైన ప్రశంసలు లభించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన (హెూల్ ఆఫ్ గవర్నమెంట్ హెూల్ ఆఫ్ సొసైటీ) భావనను అత్యంత ప్రభావవంతంగా ఆచరణలోకి తీసుకువచ్చిన జిల్లాగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు, జూనియర్ కళాశాలలు, రైతు వేదికలు, పోలీస్ స్టేషన్లు, పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, వాటర్ ట్యాంక్ ప్రాంతాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, రోడ్ల ఇరువైపులా ఇలా వివిధ ప్రదేశాలలో మొత్తం 29, 103 ఇంకుడు గుంతలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంకా 2,581 ఇంకుడు గుంతలు నిర్మాణం ప్రగతిలో ఉన్నాయన్నారు. ఎంజీ ఎన్ ఆర్ ఇ జి ఎస్ ద్వారా అర్హులైన



రైతులకు ఫాం పాండ్స్ (నీటి కుంటలు) మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 1,100 మాస్ మార్కౌట్ చేసి, ఇందులో 399 కుంటలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. రైతులు కూడా తమ స్వంత ఖర్చుతో ఫాం పాండ్స్ తవ్వి మద్దతు తెలియజేశారని, సింగరేణి యాజమాన్యం వారు, ఐటీసీ అధికారులు కూడా కొన్ని వాటర్ రీచార్జ్ స్ట్రక్చర్లు వారి నిధులతో పూర్తి చేశారన్నారు. అన్ని ప్రభుత్వ భవనాల వద్ద కనీసం 1%ఇ1ఇ%1 మీటర్ల ఇంకుడు గుంతలు క్రొత్తవి ఏర్పాటుచేయాలని ఆదేశించామన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలన్న సంకల్పంతో అధికారులు స్వయంగా శ్రమదానం చేసి ఇంకుడు గుంతలు నిర్మించారని, ఈ కృషిని చూసిన ప్రజలు ప్రేరణ పొందుతూ, తమ స్థాయిలో భాగస్వామ్యం చేశారని, ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం ఇంకుడు గుంతల తో నిండి కనిపిస్తుందన్నారు. ఇది ప్రభుత్వ యంత్రాంగం , సమాజం కలిసికట్టుగా సాధ్యమయ్యే విజయానికి ఓ ప్రతీకగా నిలిచిందని, అలస్యంగా ప్రారంభించినా, 29,103 ఇంకుడు గుంతలు నిర్మించి కేటగిరీ 3లో నిలిచిన జిల్లాకు కేంద్రం నుంచి %జ=% మద్దతు అందించబడుతుందని హామీ ఇవ్వబడిందని, భారత ప్రభుత్వ అధికారులు, కేంద్ర మంత్రుల ప్రశంసలు మండల స్థాయి అధికారులు, వారి ఫీల్డ్ సిబ్బందికే చెందుతాయన్నారు. వారి ఈ విజయానికి శ్రమించిన నిజమైన శ్రేయోభిలాషులు. ఇంకుడు గుంతల ప్రచారాన్ని అర్థంతో స్వీకరించి, అంకితభావంతో అమలు చేసిన వారందరికీ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 4, ప్రజా జ్యోతి :

భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సు లలో భాగంగా బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చెలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నమోదించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు దరఖాస్తులను స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తహశీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు
# నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి – పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ–సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత



డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు.
బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు.
కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు.
గోదావరి నీటిలో వెయ్యి టీ–ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయాని–కై–నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు–రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

### –దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
### –టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య డిమాండ్

జనగామ, జూన్ 04(ప్రజాజ్యోతి): జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ



వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు.ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ,సమస్యల పై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం జనగామలోని పూసల భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని సంబరాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇత ప్రభుత్వం నుంచి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ,



జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు.విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జనగాం జిల్లా మహాసభలు త్వరలో విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు నవీన్ చారి, కృష్ణమూర్తి, కరుణాకర్, పరశురాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు నూతనంగా ఫెడరేషన్ సభ్యత్వం తీసుకున్నారు.

**సన్నాహక కమిటీ ఏర్పాటు:**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో తొమ్మిది మంది సభ్యులున్నారు. నీల నరేష్ బాబు(మెట్రో),గూడూరు లెనిన్(ప్రజాజ్యోతి), చింతకింద కృష్ణమూర్తి (వరంగల్ వాయిస్), బొడ్డు రంజిత్ (జనంసాక్షి), గూడూరు కరుణాకర్ (తెలంగాణ ముచ్చట్లు),కందుల నర్సింగరావు (జనం), వేముల నర్సింగం(జ్యోతి), కుచన సుప్రీం(టీ ఛానెల్), గోవర్ధన్ (దిశ) తదితరులు సన్నాహక కమిటీలో ఉన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు పూర్తి చేసి జిల్లా మహాసభ జరపాలని సమావేశం తీర్మానించింది.

# ప్రవేట్‌లో "ఫీ జులుం"

### – సీబీఎస్సీ పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న పాఠశాలలు
### – ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి
### పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కమిటీ డిమాండ్

చేవెళ్ల జూన్ 04(ప్రజా జ్యోతి): ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీ జులుం అరికట్టాలని పి డి ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారంచేవెళ్ల డివిజన్ వ్యాప్తంగా ఎటువంటి అనుమతి లేకుండా, ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు కార్పొరేటు స్కూళ్లను సీజ్ చేసి వాటిని నడుపుతున్న యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని పిడిఎస్ యు చేవెళ్ళ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ ఎంఐఎస్ కి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేష్ లు మాట్లాడుతూ.. ఇంటర్నేషనల్ పేర్లతో అనుమతులు లేనప్పటికీ స్కూల్ యొక్క పేరు రికగ్నైజేషన్ ఒకటి ఉంటే స్కూల్ పేరుకు చివరన ఇంటర్నేషనల్ స్కూల్ అని తగలేసి తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్న ప్రైవేటు స్కూళ్లను మూసివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిస్టిక్ ఫీజు రెగ్యులేటర్ కమిటీ అనుమతి లేకుండా 2025– 26 అకాడమిక్ ఇయర్ కు ముందు అడ్మిషన్లు తీసుకుంటూ తమ ఇష్టానుసారంగా ఫీజుల దోపిడికి పాల్పడుతున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్లపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా




హక్కు చట్టం ప్రకారం 25% ఉచిత సీట్లను వెంటనే ప్రతి ప్రైవేటు కార్పొరేటు స్కూల్లలో అమలు చేయాలని , దానితోపాటు ప్రతి ప్రైవేటు స్కూల్ కార్పొరేట్ స్కూల్ తమ యొక్క ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ లో పెట్టాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఏ ఒక్క స్కూలు కూడా అమలు చేయడం లేదని ఇలాంటి స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీబీఎస్సీ అనుమతి లేకుండా సిబీఎస్సీ పేరు మీద విద్యార్థులను మోసం చేస్తున్న స్కూళ్ల యొక్క గుర్తింపు రద్దుచేసి విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని లేకుంటే పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

మొదటిపేజీ తరువాయి..

హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు–కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభంలోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనేదాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహించనున్నారు. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు– తెలుస్తోంది.



# ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

అవుతుందని స్పష్టం చేసింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల ముద్రణ తుది దశలో ఉందని పేర్కొంది. జూన్ మొదటి వారంలోపుగా ముద్రణ పూర్తవుతుందని.. 2024–25 సంవత్సరానికి వినియోగించగా మిగిలిన పుస్తకాలను అవసరమైన చోట్ల పంపిణీ చేస్తున్నామని తెలిపింది. జూన్ మధ్య నాటికి 100 శాతం పుస్తకాల పంపిణీ పూర్తి చేస్తామని.. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీలు సోమవారం తెరుచుకోనున్నాయి. ఈ ఏడాది నుంచి విద్యా సంవత్సరం సమయాల్లో ఇంటర్ బోర్డు మార్పులు తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండగా ఈ ఏడాది ఏప్రిల్ 1నే ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుంచి 23 వరకు తరగతులు నిర్వహించి, ఆపై వేసవి సెలవులు ఇచ్చారు. తిరిగి 2025–26 విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుంది. ఈ సంవత్సరం నుంచే కొత్తగా ఎంబైపీసీ చదివే అవకాశం విద్యార్థులకు కల్పించారు.

## టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి -టె-ట్‌కు 1,83,653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం టెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

# విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తన

### గుల్జార్ హౌజ్ మృతుల కుటుంబం పట్ల దురుసుతనం చర్యలు తీసుకోవాలంటూ సిఎంకు రాజాసింగ్ లేఖ

హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద బాధితుల పట్ల విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. చార్మినార్‌లోని గుల్జార్ హౌస్‌లో జరిగిన వినాశకరమైన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన మన నగరాన్ని కలచివేసింది. మృతుల కుటుంబానికి ఊహించలేని దుఃఖాన్ని కలిగించింది. బాధితులకు పరిపాలన సాధ్యమైనంత మద్దతు అందించాల్సిన సమయంలో విద్యుత్ శాఖకు చెందిన ఓ అధికారి వారిపట్ల అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించాడు. ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబం నుంచి ...2.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అంతే కాకుండా.. ఇంట్లోని ఓ మహిళా సభ్యురాలి పట్ల అభ్యంతరకరమైన భాషను కూడా ఉపయోగించారు. ఆ అధికారి ఆమె ఫోన్‌ను లాక్కొని బెదిరింపులకు దిగాడు. ఇప్పటికే బాధలో ఉన్న కుటుంబాన్ని మరింత ఇబ్బంది పెట్టడం దారుణం.. ఇటువంటి ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. ఇది ప్రజా సేవా నైతికతను ఉల్లంఘించడం. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ యంత్రాంగానికి చెడ్డపేరు తెస్తాయి. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈ నేపథ్యంలో పూర్తి దర్యాప్తు జరిగే వరకు సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయండి..సంఘటనపై ఉన్నత స్థాయి విచారణను ప్రారంభించండి. అధికారిపై చట్టపరమైన, క్రమశిక్షణా చర్యలు తీసుకునేలా చూసుకోండి. బాధిత కుటు–ంబానికి అవసరమైన రక్షణ, మద్దతు అందించాలని రాజాసింగ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి..

, ప్రభుత్వం పట్టింపు తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను కాపాడుతాం అని స్పష్టత ఇచ్చారు. ఈ మధ్యే మాపై కేసులు పెట్టడం, కమిషన్లు ఏర్పాటు– చేయడం తప్ప అసలు సమస్యలపై ప్రభుత్వాన్ని పట్టించుకోడం లేదని, నిజమైన ప్రజా సమస్యలను వదిలి మిగతా విషయాల్లో బిజీ అయ్యారని తెలిపారు. ఇక రేపటి కేబినెట్ సమావేశంలో రైతు బంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తీవ్రంగా పిలుపునిచ్చారు.



# విజయోత్సాహంలో ఘోర విషాదం

మొదటిపేజీ తరువాయి..

విషమంగా ఉన్నట్టు సమాచారం. దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలించారు.అభిమానులను నియంత్రించేందు కు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్–2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు–న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967